తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 10 నవంబర్ 2024 | పేజీలు-18

## 26 రోజుల పాటు ప్రజా విజయోత్సవాలు

హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్న నేపథ్యంలో నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజా విజయోత్సవాల నిర్వహణపై భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ప్రజా విజయోత్సవాలు ఏ విధంగా జరపాలి? ఏ అంశాలపై ప్రచారం చేయాలి? అనే దానిపై విధివిధానాలను రూపొందించేందుకు సమావేశమయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా.. పెద్దఎత్తున ఉత్సవాలు నిర్వహించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా.. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు 26 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహించనున్నారు. - మిగతా2లో



# ప్రాణాలు తీస్తున్న కుప్పలు

## రోడ్లపైనే వడ్లు...

వాహనాలు తిరిగే రోడ్లపై వడ్లు ఆరబోయడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మూడు రోజుల క్రితం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం పోతారం వద్ద ట్రాక్టర్ బైక్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడానికి రోడ్డు పై వడ్ల కుప్పలే కారణమయ్యాయి. ఈ ఒక్క సంఘటనే కాదు ప్రతి ఏటా వానకాలం, యాసంగి పంట కోత సీజన్ లో ఇదే సమస్య ఎదురవుతోంది.

2

## హుజూరాబాద్‌లో ఉద్రిక్తత

- అస్వస్థతకు గురైన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..
- రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కౌశిక్ రెడ్డి ధర్నా
- అనుమతి లేకుండా వందలాది ఒక్కసారిగా అంబేడ్కర్ చౌరస్తా వద్దకు చేరుకోవడంతో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం
- ఈ క్రమంలో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.
- హుటాహుటిన ఆయన్ను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు



## కుల గణనపై మీ వైఖరేంటి!

హైదరాబాద్



కులగణనకు బీజేపీ అనుకూలమా కాదా ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశవ్యాప్తంగా సర్వే చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తారా లేదా అని నిలదీశారు. తెలంగాణలో కులగణన సర్వేపై లక్ష్మణ్ అభిప్రాయం చెప్పాలని ప్రశ్నించారు. ఇవాళ(శనివారం)గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల కోసం కులగణన జరుపుతున్నామని బీజేపీ నేతలు అంటున్నారని అన్నారు. సర్వేను అడ్డుకోవాలని చూస్తే లక్ష్మణ్ ద్రోహిగా మిగిలిపోతారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలా వద్దా అని నిలదీశారు. బీజేపీ ఎన్నికల్లో పూర్తిగా మతం రంగును - మిగతా2లో

## ప్రాణాలు తీస్తున్న కుప్పలు

మెదక్

వాహనాలు తిరిగే రోడ్లపై వడ్లు ఆరబోయడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మూడు రోజుల క్రితం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం పోతారం వద్ద ట్రాక్టర్ బైక్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడానికి రోడ్డు పై వడ్ల కుప్పలే కారణమయ్యాయి. ఈ ఒక్క సంఘటనే కాదు ప్రతి ఏటా వానకాలం, యాసంగి పంట కోత సీజన్ లో ఇదే సమస్య ఎదురవుతోంది. గడిచిన మూడేళ్లలో ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రోడ్లపై వడ్ల కుప్పల కారణంగా ప్రమాదాలు జరిగి పది మందికి పైగా చనిపోయారు.పెద్ద సంఖ్యలో గాయపడ్డారు.. ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రధాన రహదారులతో పాటు పలు ఇతర రహదారుల పై కూడా పెద్ద ఎత్తున్న వడ్లను అరబోస్తున్నారు రైతులు. దీంతో చాలా చోట్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మరో వైపు కొనుగోలు కేంద్రాల వద్ద స్థలం లేకపోవడం వల్ల రైతులు రోడ్లపై వడ్లు ఆరబోస్తున్నమని అంటున్నారు. రోడ్లపై పెద్ద ఎత్తున్న వడ్ల కుప్పలు ఉండడం వల్ల వీటిని గమనించక వేగంగా వెళ్తున్న వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయి. వడ్లను అరబెట్టడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.ఉమ్మడి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులతో పాటు, నేషనల్ హైవేలపై సైతం రైతులు వడ్లు ఆరబోస్తున్నారు. నర్సాపూర్ ఉంచి తూప్రాన్ వెళ్లే దారిలో.. మెదక్ పాపన్నపేట, పెద్దశంకరంపేట రూట్‌లో, కొల్చారం వెల్దుర్తి, రంగంపేట- జోగిపేట, చేగుంట బోనాల రూట్లతో పాటు 44 నెంబర్ నేషనల్ హైవే పై, మెదక్ ? హైదరాబాద్ నేషనల్ హైవేపై కిలోమీటర్ల పొడుగునా వడ్లు ఆరబోస్తున్నారు. రాత్రి పూట వడ్లను కుప్ప చేసి వర్షానికి తడవకుండా టాపర్లుకప్పి, గాలికి ఎగిరి పోకుండా బండరాళ్లు పెడుతున్నారు. రోడ్డు సగం వరకు ఆక్రమించి వడ్లు ఆరబోస్తుండగా రాత్రి వేళ కుప్పలు, బండరాళ్లు కనిపించక వాహనదారులు ఇబ్బందులు పడుతుండడంతో పాటు, ప్రమాదాలు జరుగుతున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లపై సగం వరకు వడ్ల కుప్పలు ఉండడంతో ఒకే వైపు నుంచి వాహనాల రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ఇది ప్రమాదాలకు దారి తీస్తోంది. గత వారం, పది రోజులుగా వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో పెద్ద మొత్తంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తోంది. కానీ ధాన్యం కాంటా పెట్టడం లేదు. ఈ కారణంగా పెద్ద మొత్తంలో ధాన్యం పేరుకుపోతోంది. కేంద్రాల వద్ద స్థలం సరిపోక చాలా మంది రైతులు వడ్లను రోడ్లపై ఆరబోస్తున్నారు.కాగా వడ్లు కొనుగోలు స్పీడ్ గా జరగడం లేదని, మరో వైపు వడ్లు అరబోయడానికి తమకు స్థలం లేదని, అందుకే ఇలా తప్పనిసరి పరిస్థితుల్లో ఇలా రోడ్ల పై వడ్లను అరబోసుకుంటున్నామని అంటున్నారు రైతులు. ఇలా రోడ్డు పై వడ్లు పోసి వాటి వల్ల రోడ్డు ప్రమాదాలు జరగకుండా కూలీలను సైతం ఏర్పాటు చేస్తున్నాం అని, వారికి రోజుకు వెయ్యి రూపాయలు ఇస్తున్నామని అంటున్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేస్తే మాకు ఇబ్బందులు ఉండవు అని అంటున్నారు రైతులు.

# 26 రోజుల పాటు ప్రజా విజయోత్సవాలు

-మొదటిపేజీ తరువాయి

ఈ విషయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఉత్సవాల నిర్వహణపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం? ఉప ముఖ్యమంత్రి భట్టి అధ్యక్షతన సచివాలయంలో సమావేశమై.. ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దింపి? రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామన్న మల్లు భట్టి విక్రమార్క.. ఏడాది పాలనలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. దేశంలోని మరే రాష్ట్రంలో లేని తీరుగా విప్లవాత్మక మర్పులకు శ్రీకారం చుట్టామని, అంచనాలకు మించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. ఈ విషయాల్ని ప్రజలందరి ముందు ఉంచేందుకు.. ఈ వేడుకల్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలను కలుపుకుని.. 26 రోజుల పాటు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నామన్న భట్టి విక్రమార్క, ఈ ఏడాదిలో ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా కార్యక్రమాల రూపకల్పన జరగాలని నిర్దేశించారు. ప్రభుత్వ గ్యారెంటీ పథకాలైన మహిళలకు ఆర్టీసీలో బస్సులో ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత కరెంట్, ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు, ఇందిరా మహిళా శక్తి తదితర పథకాలతో పాటు ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజల్లోకి తీసుకువెళతామని చెప్పారు.ఇప్పటికే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో 50 వేల ప్రభుత్వ కొలువులు కల్పించామన్న భట్టి, రూ. 18 వేల కోట్ల వ్యవసాయ రూణాల్ని మాఫీ చేసామని, మహిళా సంఘాలకు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించామని చెప్పారు.భారత ప్రథమ ప్రధాని, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు నాడు ఈ ఉత్సవాలను ప్రారంభిస్తామన్న భట్టి విక్రమార్క, రాష్ట్రంలో పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలకు రూపకల్పన చేయనున్నట్లు వెల్లడించారు. ఉత్సవాల ముగింపు రోజైన డిసెంబర్ 9 న భాగ్యనగరంలో.. వేలాది మంది కళాకారులతో ప్రదర్శనలు చేస్తామని, ప్రత్యేక లేజర్ షో లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఆ రోజే గ్రూప్- 4 పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందచేయనున్నట్లు తెలిపారు.

# హుజూరాబాద్‌లో ఉద్రిక్తత..

**కరీంనగర్:** హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేపట్టిన ధర్నా తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కౌశిక్ రెడ్డి ధర్నా చేపట్టారు. అనుమతి లేకుండా వందలాది ఒక్కసారిగా అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకోవడంతో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యేతో సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హుటాహుటిన ఆయన్ను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. దళిత బంధు రాని వారంతా దరఖాస్తు చేసుకోవాలని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు భారీగా దరఖాస్తులు వచ్చాయి. అయితే రెండో విడత దళిత బంధు ఇవ్వాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే ధర్నా, రాస్తారోకోకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పెద్దఎత్తున దరఖాస్తుదారులతో కలిసి హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్దకు ఎమ్మెల్యే చేరుకున్నారు. వారితోపాటు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరూ కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. అయితే వారిని అడ్డుకునేందుకు హుజురాబాద్, జమ్మికుంట సీఐలు, ఎస్ఐలు తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, నిరసనకారులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పరిస్థితిని అదుపు చేసేందుకు దళిత బంధు లబ్ధిదారులతోపాటు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు వ్యాన్‌లో ఎక్కించే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో వారి మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. దీంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పోలీసులు అతన్ని హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. అలాగే ఆందోళనకారులను వ్యానులో ఎక్కించి స్టేషన్‌కు తరలించారు. అయితే మహిళా పోలీసులు లేకపోవడంతో మహిళా ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసేందుకు వెనకడుగు వేశారు. అనంతరం మహిళా కానిస్టేబుళ్లను పిచిలించి రోడ్డుపై భైఠాయించిన వారిని అదుపులోకి తీసుకున్నారు. నిరసన నేపథ్యంలో వరంగల్- కరీంనగర్ జాతీయ రహదారిపై దాదాపు గంటపాటు వాహనాలు నిలిచిపోయాయి.

## కుల గణనపై మీ వైఖరేంటి!

-మొదటిపేజీ తరువాయి

పూసిందని ఆరోపించారు. లక్ష్మణ్ మీద గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ గౌరవాన్ని పోగొట్టుకున్నారని అన్నారు. బలహీన వర్గాలను అవమానించే విధంగా లక్ష్మణ్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు బీజేపీ వ్యతిరేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

**బీజేపీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**

“బీజేపీ నేతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాజస్థాన్‌లో రిజర్వేషన్ అమలు చేస్తుంటే హేమంత్ సొరేన్‌ను అరెస్ట్ చేశారు. వీపీ సింగ్ రిజర్వేషన్లు తెస్తే కమండలం పేరు మీద పదవి నుంచి తప్పించారు. బలహీన వర్గాలకు చెందిన మోదీ బీసీల కోసం పదేళ్లలో ఏమైనా చేశారా చెప్పాలి. తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి బీసీ అధ్యక్షుడిని తీసేశారు. సివిల్ సొసైటీలో అందరి అభిప్రాయం తీసుకుని కులగణన చేస్తున్నాం. కులగణనకు అడ్డం పడటానికి బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తుంది. ప్రభుత్వం ఏ డాక్యుమెంట్ అడగట్లేదు. సమాచారాన్ని ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుంది. బీఆర్ఎస్ సర్వే చేపట్టలేకపోయింది. మేము చేస్తున్నాం సహకరించండి. మూసీ పరివాహక ప్రాంత ప్రజల జీవన విధానం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రక్షాళన చేస్తున్నారు. మీరు చేయలేని ప్రక్షాళన మేము చేస్తున్నాం సహకరించాలి.. వీలయితే సపోర్ట్ చేయాలి” అని మంత్రి పొన్నం ప్రబాకర్ అన్నారు.

**చట్టాన్ని చేతుల్లోకి తీసుకోము..**

“మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ అన్నట్లు కులగొట్టిన ప్రాంతాలకు వస్తాం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు, వారిచ్చిన గ్యారంటీలు ఏమయ్యాయి. ముందుగా చెప్పాలి. కిషన్ రెడ్డి ఏవిధంగా హైదరాబాద్‌కు ఉపయోగపడుతున్నారో టవర్ సర్కిల్ దగ్గర చర్చకు సిద్ధమా అంటే సప్పుడు చేయలేదు. జైలు కట్టినం కేసీఆర్ కుటుంబం అంతా జైలుకే అని బండి సంజయ్ అన్నారు. కేటీఆర్‌ని పామ్‌హౌస్ కేసులో ఎందుకు అరెస్ట్ చేయట్లేదని బండి సంజయ్ అంటున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని మేము అరెస్ట్ చేయం. కేటీఆర్ , కేసీఆర్, హరీష్ రావులను అరెస్ట్ చేస్తామని మేము అనలేదు. పదేళ్లు అధికారంలో ఉండి ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ పట్టింది మీరు కాదా. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాబోయే పార్లమెంట్ సెషన్‌లో ఢిల్లీకి వెళ్లి కొట్లాడతాం. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండక పోతే మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోతారు” అని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

## నూతన విద్యా విధానంపై ఏ.యు లో రెండు రోజుల జాతీయ సదస్సు

ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 11 12 తేదీల్లో జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు విద్యా విభాగాధిపతి, సదస్సు డైరెక్టర్ డాక్టర్ టి.షారోన్ రాజు తెలిపారు. శనివారం ఉదయం విభాగంలో సదస్సు వివరాలను ఆయన వివరించారు. ఈక్విటీ, డైవర్సిటీ అండ్ ఇంక్లూజన్ ఎన్.ఈ.పీ 2020 ఇష్యూస్, కన్సన్స్ అండ్ చాలెంజెస్ అనే అంశంపై రెండు రోజులు సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సహకారంతో సదస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్లాటినం జూబ్లీ గెస్ట్ హౌస్ లో 11వ తేదీ సోమవారం నాడు సదస్సును ఏయూ విసి ఆచార్య జి.శశిభూషణరావు ప్రారంభిస్తారని చెప్పారు.

రెండు రోజుల సదస్సులో భాగంగా నూతన విద్యా విధానం 2020 అమలు అనంతరం అంశాలు నిపుణులు చర్చిస్తారు. ప్రధానంగా నాణ్యత కలిగిన టీచర్ల శిక్షణ అవసరాన్ని సూచించడం , గ్రామీణ ప్రాంతాల, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సైతం నూతన విద్యా విధానం అందుబాటులో ఉండే విధంగా చూడటం, వైవిధ్యమైన విద్యార్థుల కోసం అనుకూలమైన నూతన పాఠ్యక్రమం అభివృద్ధి తదితర అంశాలను ఈ సదస్సులో నిపుణులు చర్చిస్తారు.

# ఖబడ్దార్.. సాకి ఆనంద్

**-స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పూటకో పార్టీ 37వ వార్డు ప్రజలని మోసం చేశావు**

**-బీఆర్ఎస్ పార్టీ 37 వ వార్డు నాయకులు సాయిప్రేమ్ సామల్ల**



**సిద్దిపేట ప్రజాజ్యోతి:**

సిద్దిపేట పట్టణ కేంద్రంలోని 37 వ వార్డులో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ 37 వ వార్డు నాయకులు సామల్ల సాయిప్రేమ్ మాట్లాడుతూ 37వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు సాకి ఆనంద్ స్వార్థ రాజకీయాల కోసం పూటకు పార్టీ మారి వార్డు ప్రజలను మోసం చేశారన్నారు. పూటకో పార్టీ మారే సాకి ఆనంద్ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ను విమర్శించే అర్హత లేదన్నారు. గతంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకు ఇచ్చిన మాట ప్రకారం సాకి ఆనంద్ కుటుంబ సభ్యులను కౌన్సిలర్ గా గెలిపిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో అర్హులకు అందకుండా అక్రమాలకు పాల్పడ్డారన్నారు. సంక్షేమ పథకాలలో అర్హులకు కాకుండా కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించారన్నారు. ఖబద్దర్ మైనంపల్లి అంటూ హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాటలతో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మద్దెల నర్సింలు, గ్యాదరి సందీప్, సమాల్ల గణేష్, ఎర్ర రజనీకాంత్ సోషల్ మీడియా ఇంచార్జ్ బత్తుల ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా సర్వేలో పాల్గొన్న అధికారులు

**చిన్నకోదూర్, నవంబర్ 9(ప్రజా జ్యోతి):**



అపోహాలకు తావు లేదు పుకార్లకు నమ్మకండి సర్వేకు వచ్చిన వారికి పూర్తి వివరాలు అందించండి ప్రభుత్వం నిర్ణయిస్తున్న సమగ్ర ఇంటింటి కీ కుటుంబ సర్వే దేశ చరిత్రలో తీరుస్తాయంగా నిలిచిపోయింది. శనివారం మండల పరిధి రాముని పట్ల గ్రామంలోని ఈ సందర్భంగా తాసిల్దార్ విజయలక్ష్మి మాట్లాడుతూ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల అంశాల ప్రతిపాదికంగా 75 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను సేకరించడం జరుగుతుందని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించేందుకు సర్వ దోహదపడుతుందని స్పష్టం చేశారు. సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలి. కుటుంబ సభ్యులు తమ వివరాలు తెలుపుతే రేషన్ కార్డు ఆరోగ్యసి కార్డు పింఛన్లు పోతాయి అని అపోహాలు విడాలని కొందరు కావాలని దుష్టచారం చేస్తున్నారు. సమాజంలోని ఏ వర్గం వారు ఏ స్థాయిలో ఉన్న రత్న విషయంతెలుసుకుంటున్నమన్నారు. వివరాల ఆధారంగ రాబోయే రోజులలో ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టిన పెట్టేందుకు వీలుంటుందన్నారు దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడంతోనే పాటు ఇతర రాష్ట్రాలకుఆదర్శంగానిలవబోతుందన్నారు. ఇంటింటిసర్వేకు అందరూ సహకరించాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంప్ర పతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇంటింటికీ కుటుంబ సర్వే ఆవేదన దేశంలోనే ఇది ప్రధమణి ఈ సర్వేలో తీర్చుకున్న వివరాలు రాష్ట్ర ప్రభుత్వానికి సరియైన వాళ్లకు కూడా స్థానికంగా ఉన్న నాయకులకు సహకారం అందించి సర్వేలో పాల్గొనే విధంగాచూడాలని సర్వేలో రాష్ట్రంలోఉన్న ప్రతిఒక్కరికి విద్యావైద్య సమాధిక ఆర్థికరాజకీయ ఉపాధి అవకాశాలకు మెరుగుపడతాయని వివిధ ప్రజాసంఘాల కుల సంఘాల మేధావుల విద్యావంతుల వివిధ రాజకీయ పార్టీ నాయకుల ప్రతిఒక్కరుసర్వేకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు బొల్లం సతీష్ కుమార్,ఎంపీడీవో ,ఎంపీఎం, పంచాయత్ కార్యదర్శి, పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలి

**-గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి**

**జగదేవపూర్:నవంబర్ 09(ప్రజాజ్యోతి)**



ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించి మద్దతు ధర పొందాలని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని మాందాపూర్, వట్టిపల్లి గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే ముందు ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందవచ్చని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని చెప్పారు. ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ గా 500 రూపాయలను ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు యశ్వంత్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, పైతర నరసింహారెడ్డి, బిక్షపతి, అంజయ్య, రాజేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, శ్రీపతి రవి, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

# మెస్ చార్జులు పెంపు పై హర్షం



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**

గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జులను పెంచుతు ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడంతో సిద్దిపేట తెలంగాణ మైనారిటీ గురుకులం విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గురుకుల ఉపాధ్యాయులలతో కలిసి విజయసంకేతం చూపెట్టారు..

# కార్తీక మాసంలోని శ్రవణ నక్షత్రం ప్రత్యేకం

**-కోటి శివలింగాలను పూజించిన ఫలితం కలుగును**

**-రామకోటి రామరాజు దంపతుల ప్రత్యేక అభిషేకాలు**





**రాయపోల్ నవంబర్ 9 ప్రజా జ్యోతి**

కార్తీకమాసంలో వచ్చే శ్రవణ నక్షత్రంను పురస్కరించుకొని శనివారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద మహాశివునికి రామకోటి రామరాజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతు కోటి శివలింగాలను పూజించిన ఫలితం ఈ శ్రవణ నక్షత్రం వల్ల కలుగునన్నారు. ఈ కార్తీకమాసంలో దీపారాధన చాలా శ్రేష్ఠమైనదన్నారు. శివాలయాల్లో, వైష్ణవ దేవాలయాల్లో ప్రతిఒక్కరు దీపాలు వెలిగించి భక్తిలో మునిగిపోయే మాసమే ఈ కార్తీకమాసం అన్నారు.

# శ్రీదేవి భూదేవి సమేతలి గోవిందరాజస్వామి కళ్యాణం కమనీయం

(ప్రజాజ్యోతి నవంబర్09/ తలకొండపల్లి)

శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి కళ్యాణం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జల్ గ్రామంలో గోవిందరాజస్వామి కొండపై అయ్యపరెడ్డి ఆధ్వర్యంలో" శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి కళ్యాణం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.వెల్జాల్ గ్రామ వాస్తవ్యులు నాగులపల్లి ముకుందరావు రేణుక దంపతులు, స్వామి వారి కళ్యాణం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్.శ్రీనివాస్ యాదవ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తి, కూన రవి,నరేందర్ గౌడ్ శివ విజయ్ కుమార్,సూరిశెట్టి భాస్కర్,శ్రీను, పోల



ప్రభాకర్, గోపాలకృష్ణ,మోహన్ గుప్త,భయ్యా ఇస్త్రారి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే రెండు వారాలలో పూర్తి చేసే విధంగా ప్రణాళికలతో ముందుకు

**– జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు**

సంగారెడ్డి, నవంబర్ 9 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రభుత్వ సూచనల ప్రకారం సమాచారాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు .శనివారం సంగారెడ్డి పట్టణంలోని రాం నగర్ కాలనీ, 22 వ వార్డులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎన్యూమరేటర్ పాత్ర పోషించి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు . అనంతరం సంగారెడ్డి మండలం , కొత్లాపూర్ గ్రామంలో ఇంటింటి కుటుంబ సర్వే, కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు, ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు . ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రక్రియకి మూడు రోజులపాటు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని శనివారం నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు . హౌస్ లిస్టింగ్ ప్రక్రియ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర్ నరసింహ , ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి అటవీ , పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 4500 హౌస్ హెూల్డ్స్ ఉన్నాయని, వాటికీ అనుగుణంగా , 3400 ఎన్యూమరేటర్ బ్లాక్లు గా ఏర్పాటు చేసి ఎన్యూమరేటర్లను నియమించడం జరిగిందన్నారు , రిజర్వ్డ్ ఎన్యూమరేటర్లను కూడా సిద్ధంచేయడం జరిగిందన్నారు . వీరందరికి సర్వే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు . 10 మంది ఎన్యూమరేటర్ లకు ఒక సూపర్ వైజర్ , ప్రతిమండలానికి ఒక జిల్లాఅధికారిని ప్రత్యేక అధికారిగా , ప్రతి నియోజకవర్గాని ఒక అధికారిని నియమించడం జరిగిందన్నారు . ఈ సర్వే రెండు వారాలలో



పూర్తి చేసే విధంగా పారదర్శకంగా, వేగంగా, ప్రభుత్వ సూచనల ప్రకారం సర్వేను నిర్వహించుటకు పక్కా ప్రణాళికలతో ముందుకు కలెక్టర్ తెలిపారు . ఉదయం ఏడు గంటలకే ఈ సర్వే మొదలుపెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకొని రోజువారి నివేదికలు తెప్పించడం జరుగుతుందని అన్నారు, సర్వే చేసిన రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రపరచడం జరుగుతుందన్నారు,సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియ సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు, సర్వే చేసే ఎన్యుమినేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండా సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు .ఈ సర్వే కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , మండల ప్రత్యేకాధికారి ఖాసీం బేగ్ , ఆర్డీ ఓ రవీందర్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొంతకాలంగా ప్రధాన ద్వారానికి తాళం వీటికి చుక్కలు కారణాలు తెలియక లబ్ధిదారులు తికమక నల్ల పోచమ్మ

**-పక్క నుండి ఉన్న ప్రధాన ప్రధాన దారికి వాహనాలకు అడ్డంకి చుట్టూ తిరిగి పోతున్న లబ్ధిదారులు అ జీవిధికారులు**

రామాయంపేట ప్రజా జ్యోతి నవంబర్ 9

మండలానికి అభివృద్ధికి మూలస్థానంగా ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయం సౌకర్యాలు అగమ్య గోచరంగా మారాయని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు .తమ తమ దరఖాస్తులు సమస్యలు నివేదించడానికి కార్యాలయానికి వెళ్ళవలసిన ప్రధాన ద్వారం తాళం వేసి కొంతకాలంగా ఉండడం విశేషం దానికి కారణం అధికారులు చెబుతున్న పక్కనే దుకాణాల యజమానులు ప్రజలు మలమూత్ర విసర్జనకు వాడుకుంటున్నారని తెలుపడం దానికోసమే తాళాలు వేసామని చెబుతున్న నల్ల పోచమ్మగుడి పక్కనుండి ఉన్నదారి మురుగు కాలువ నిర్మించి కనీసం ద్విచక్ర వాహనాలు కూడా పోవడానికి ఆస్కారం లేకపోవడంతో ఈ సమస్య గందరగోలంగా మారిందని ప్రజల ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సమస్యలు వచ్చినా పరిష్కరించకుండా తాళాలు వేస్తే సమస్య పరిష్కారం అవుతుందా అని ప్రశ్నిస్తున్నారు ఆఫీసు సమయంలో ఓపెన్ చేసి రాత్రి సమయంలో తాళాలు వేసిన దారి గమ్యం తెలుస్తుంది కానీ మొత్తానికి మొత్తం ప్రధాన దారికి తాళాలు వేసి చోద్యం




చూస్తున్న అధికారుల వైనం అర్థం కావడం లేదు ప్రజలు అంటున్నారు దారి గేటు ఓపెన్ చేయాలని ప్రజలు కోరుతున్నారు అంతేకాకుండా మండల నిధులు ఖర్చుచేసి పొదలు గడ్డి రహస్య స్థలాలుగా మారిన కార్యాలయ వాతావరణాన్ని మార్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న

**-ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి**



బషీరాబాద్ నవంబర్ 09 ప్రజా జ్యోతి

తాండూర్ మాజీ ఎమ్మెల్యే యం నారాయణ రావు మహరాజ్ వియంకుడు మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎన్ పి వెంకటేష్ తమ్ముడు నారాయణా పెట్ ఎస్పీ వెంకటేశ్వర్లు కూతురు వికారాబాద్ జిల్లా సబ్ కలెక్టర్ ఉమ హారతి వివాహ వేడుకలలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,జె పి ఎల్ లక్ష్మరెడ్డి గొట్టిగా మహరాజ్ కుటుంబసభ్యులు రమేష్ మహరాజ్, సురేష్ మహరాజ్, వెంకటేష్ మహరాజ్, రాకేష్ మహరాజ్, రోహిత్ మహరాజ్, నవ్య శ్రీ మల్కో డ్ రాజకీయ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# వృధాగా పోతున్న త్రాగునీరు పట్టించుకోని అధికారులు



కుల్కచర్ల మండల్ నవంబర్ 9(ప్రజా జ్యోతి)

కుల్కచర్ల మండల కేంద్రంలో మిషన్ భగీరథ పైపు లీకేజీ కావడంతో గత పది రోజులుగా త్రాగునీరు రోడ్డుపైన వృధాగా పోవడం జరుగుతుంది దీనిపైన స్థానిక అధికారులు ఎవరు స్పందించడం లేదని వాహన దారులకు కాలనీ వాసులకు ఇబ్బంది జరుగుతుందని గ్రామస్తులు వాపోతున్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం..!

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ**

నందిగామ, నవంబర్ 09(ప్రజాజ్యోతి):

నందిగామ మండల అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని నందిగామ మండల కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ అన్నారు. ప్రతి గ్రామంలో పార్టీలకతీతంగా ప్రజలకు సహాయ సహకారాలతో మౌలిక వసతులు కల్పిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు మంచి గుర్తింపు ఉంటుంది అన్నారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో మెలగాలని, పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ నవంబర్ 9(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం: నిరుపేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లా మారిందని, ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన డిపి కాలానికి చెందిన విజయ లక్ష్మి కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 60000/- చెక్కును సదరు మహిళకి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసంలో అందించారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించిన మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ భాదిత మహిళ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదిశైవ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్" ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ నవంబర్ 9(ప్రజా జ్యోతి )

దుందిగల్ మున్సిపాలిటీ పరిధి సారెగూడెంలో నూతనంగా నిర్మించిన "ఆదిశైవ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్" ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, డివిజన్ అధ్యక్షులు శంభిపూర్ సుదర్శన్, నాయకులు కె. శ్రీశైలం, శ్రీను, బాల్ రాజ్, నాగార్జున, భాస్కర్, కార్యవర్గం సభ్యులు శేషయ్య, కామేశ్వర్ రావు, మారుతి, నాగేశ్వర్ రావు, కెబిఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వే పరిశీలన


- ఆర్డీవో మైపాల్

నర్సాపూర్(ప్రజాజ్యోతి)



నర్సాపూర్ మున్సిపల్ 4వ వార్డు మరియు మండల పరిధిలోని రుస్తుంపేట గ్రామంలో నిర్వహించిన కుటుంబ సర్వే బృందాలను శనివారం ఆర్డీవో మైపాల్ పర్యవేక్షించారు. అనంతరం రుస్తుంపేట్ గ్రామంలోని ఐకెపి సెంటర్ సందర్శించారు. రైతులతో మాట్లాడుతూ చివరి వరకు ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.ఆయన వెంట ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపీడీవో మధులత ఉన్నారు.

# అర్హులైన వారికి సంక్షేమ ఫలాల అందించేందుకే ఇంటింటి సర్వే





**-ఇంటింటి కుటుంబ సర్వే మన దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమం**

**-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

సంగారెడ్డి , నవంబర్ 9 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వపరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వర్తింపజేయాలనే సంకల్పంతో ఇంటింటి కుటుంబ సర్వే జరిపిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సర్వే విషయంలో ప్రజలు ఎలాంటి అనుమానాలకు గురి కావాల్సిన అవసరం లేదని, ప్రజల సందేహాలను నివృత్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి సర్వేను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో యావత్తు దేశానికి స్ఫూర్తిగా నిలిచే మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లను, ఎన్యూమరేటర్లకు ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియపై తన క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రణాళికా శాఖ చీఫ్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానీయాలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష జరిపారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని శనివారం నుంచి ఇంటింటి సమగ్ర సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని అన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే వారి సందేహాలు ఏమిటి అనేవి తెలుస్తాయని, తక్షణమే వాటిని నివృత్తి చేయడానికి చొరవ చూపాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనవకుండా ఎన్యూమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేలా వారిని ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించేందుకు సర్వే దోహదపడుతుందని తెలిపారు. హౌస్ లిస్టింగ్ దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఇంటింటి కుటుంబ సర్వే మన దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తున్నదని, నిబద్ధతతో సర్వే పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. సర్వే సమాచారం గ్రామ స్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్లలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.అనంతరం వీడియో సమావేశ మందిరంలో కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు . సర్వే కోసం జారీ చేసిన బుక్ లెట్ లోని అంశాలపై ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో వివరాలు నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని కలెక్టర్ కోరారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని అన్నారు. సర్వేపై ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే ఎంపిడిఓ, తహాశీల్దార్ల దృష్టికి తేవాలని అన్నారు. సమగ్ర సర్వే నిర్వహించడానికి ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , జడ్పీసీఈఓ జానకిరెడ్డి , డి పి ఓ సాయిబాబా , డి ఆర్ డి ఓ జ్యోతి , పి డి మెప్మా గీత , డి జిల్లా వ్యవసాయాధికారి శివకుమార్ , జిల్లాసాంఘీక సంక్షేమశాఖ అధికారి అఖిలేష్ రెడ్డి , జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు , జిల్లా బి సి సంక్షేమాధికారి జగదీష్ ,ఆర్డీఓలు , వివిధ శాఖల జిల్లా అధికారులు, కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దెమర్రి శ్రీ విష్ణు, శివాలయంలో అన్నదానం వితరణ

శామీర్ పేట్ ,నవంబర్ 09,(ప్రజాజ్యోతి)

ఉద్దెమర్రి శ్రీ విష్ణు, శివాలయం వద్ద అన్నదానం నిర్వహించారు. మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి పరిధిలోని పురాతనమైన అక్కన్న, మాదన్నల నాటి శ్రీ విష్ణు, శివాలయంలో శనివారం స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన గొంది నాగులు పద్మ వారి మనుమరాలు లేఖ్య శ్రీ అన్నప్రాసనాన్ని పురస్కరించుకొని మరియు మూడుచింతలపల్లి గ్రామానికి చెందిన బండ కుమారస్వామి శ్రీ దివ్య దంపతుల కుమారుడు శ్రీ వేదాంత్ కృష్ణ జన్మదినం సందర్బంగా వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. అన్నదానం నిర్వహించిన దాతలను దేవాలయం చైర్మన్ ఆడెపు ఉమామహేశ్వరీ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.



# సామజిక సర్వే తో అట్టడుగు వర్గాల అభివృద్ధి

**– రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖామాత్యులు దామోదర్ రాజనర్సింహా**

**సంగారెడ్డి , నవంబర్ 9 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



సంగారెడ్డి పట్టణం లోని విద్యానగర్ కాలనీ, వార్డు నెం 32 లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియ లో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహా, గారి కుటుంబ వివరాలను ఎన్యూమరేటర్ నమోదు చేశారు. సర్వే ప్రక్రియలో విద్యానగర్ లో గల ఇంటి నుండి మంత్రి స్వయంగా తన కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయడం ద్వారా ప్రజలకు సర్వే యొక్క ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ, ఈ సర్వే దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే జరుగుతుందన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర సమాచారాన్ని సేకరించడానికి, ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారాన్ని సమీకరించడానికి మేలైన అవకాశం అని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను సక్రమంగా, సమగ్రంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి అసలు పరిస్థితులను అర్థం చేసుకోవడంలో సహాయ పడుతుందని తెలిపారు. సర్వే ద్వారా సేకరించిన సమాచారంతో ప్రభుత్వ విధానాల రూపకల్పన, కొత్త పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం సులభం అవుతుందని అన్నారు . ఈ సర్వేలో ప్రజలందరూ పాల్గొని పూర్తి సమాచారం అందించాలని సూచించారు . సర్వే ద్వారా ప్రభుత్వం సమాజంలో వివిధ వర్గాల పరిస్థితులను బాగా అర్థం చేసుకోవడమే కాకుండా వారికి సరైన మద్దతు, అవకాశాలు అందించడం కూడా సాధ్యమవుతుందని వివరించారు. సర్వే ద్వారా సేకరించిన డేటాను విశ్లేషించడం ద్వారా, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ,ఇతర సామాజిక సమస్యలను అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. సర్వేలో వివిధ వర్గాలకు చెందిన కుటుంబాల పూర్తి వివరాలను సేకరించడం జరుగుతుందని, సేకరించిన సమాచారంతో ప్రభుత్వం వారి అవసరాలకు తగిన విధంగా సహాయం చేయగలదని మంత్రి తెలిపారు. ప్రజల చురుకైన పాత్రతో, ప్రభుత్వం వారికి కావలసిన అవకాశాలను కల్పించగలగడం సాధ్యమవుతుందని, ప్రజల సహకారమే ప్రభుత్వానికి నిజమైన మార్గదర్శకం అని మంత్రి అన్నారు . సర్వే అధికారులను మంత్రి అభినందించారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎన్యూమరేటర్, అధికారులు, తదితరులు సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు .

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రభుత్వ సూచనల ప్రకారం సమాచారాన్ని సేకరించాలి







**–జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి , నవంబర్ 9 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రభుత్వ సూచనల ప్రకారం సమాచారాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు .శనివారం సంగారెడ్డి పట్టణంలోని రాం నగర్ కాలనీ, 22 వ వార్డులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎన్యూమరేటర్ పాత్ర పోషించి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు .అనంతరం సంగారెడ్డి మండలం , కొత్లాపూర్ గ్రామంలో ఇంటింటి కుటుంబ సర్వే, కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు, ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు . ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రక్రియకి మూడు రోజులపాటు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని శనివారం నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు . హౌస్ లిస్టింగ్ ప్రక్రియ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర్ నరసింహ , ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ మంత్రి అటవీ , పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు.జిల్లావ్యాప్తంగా 4500 హౌస్ హెూల్డ్స్ ఉన్నాయని, వాటికీ అనుగుణంగా , 3400 ఎన్యూమరేటర్ బ్లాక్లు గా ఏర్పాటు చేసి ఎన్యూమరేటర్లను నియమించడం జరిగిందన్నారు , రిజర్వ్డ్ ఎన్యూమరేటర్లను కూడా సిద్ధంచేయడం జరిగిందన్నారు . వీరందరికి సర్వే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు . 10 మంది ఎన్యూమరేటర్ లకు ఒక సూపర్ వైజర్ , ప్రతిమండలానికి ఒక జిల్లాఅధికారిని ప్రత్యేక అధికారిగా , ప్రతి నియోజకవర్గాని ఒక అధికారిని నియమించడం జరిగిందన్నారు . ఈ సర్వే రెండు వారాలలో పూర్తి చేసే విధంగా పారదర్శకంగా, వేగంగా, ప్రభుత్వ సూచనల ప్రకారం సర్వేను నిర్వహించుటకు పక్కా ప్రణాళికలతో ముందుకు కలెక్టర్ తెలిపారు . ఉదయం ఏడు గంటలకే ఈ సర్వే మొదలుపెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకొని రోజువారి నివేదికలు తెప్పించడం జరుగుతుందని అన్నారు, సర్వే చేసిన రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రపరచడం జరుగుతుందన్నారు,సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియ సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు, సర్వే చేసే ఎన్యుమినేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండా సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ సర్వే కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , మండల ప్రత్యేకాధికారి ఖాసీం బేగ్ , ఆర్డీ ఓ రవీందర్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**–పెద్ద శంకరంపేట్ తిరుమలపురం చెరువులో చాపలు వదులుతున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి..**



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:**

మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని తిరుమలపురం చౌదరి చెరువులో చాపలను నీటిలోకి వదిలారు. మత్స్యకారుల అభివృద్ధికి స్టేట్ సెక్టార్ పథకం ద్వారా 100% రాయితీపై 38వేల చేపలను విడుదల చేశామన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం మత్స్యకారులు చేసుకోవాలని కోరారు... ఈ ప్రభుత్వం మత్స్యకారులకు వాహనాలు అందించడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాయిని మధుసూదన్, సురేందర్ రెడ్డి ,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నారా గౌడ్ ,ఆర్యన్ సంతోష్, పట్టణ అధ్యక్షుడు గంగారెడ్డి ,రాజేందర్ గౌడ్, రాజన్ గౌడ్, కుంట్ల రాములు, సంగమేశ్వర్, పెర్మల్ గౌడ్ భానుచందర్ గౌడ్, విట్టల్ రెడ్డి ,రఘుపతి రెడ్డి, గోవిందరావు, సాయిరెడ్డి, మహేష్ గౌడ్, శ్రీనివాస్, వీరా గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే గురుకులలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**–వాంతులు విరోచనాలు అయినప్పుడు పట్టించుకోని ప్రిన్సిపాల్**

**–ఆవేదన చెందుతున్న తల్లిదండ్రులు**

**–ప్రిన్సిపాల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి**

**–ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సి హెచ్ అశోక్...**

**నారాయణఖేడ్, నవంబర్ 9 ప్రజా జ్యోతి:**

వాంతులు విరోచనాలు ఆయన విద్యార్థులకు పట్టించుకోని ప్రిన్సిపాల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున కొంతమంది విద్యార్థులు అవస్థకు గురయ్యా అని తెలుసుకుని వెంటనే హాస్టల్ వెల్లి కు విద్యార్థులకు , ప్రిన్సిపల్ శ్రీనివాస్ తో మాట్లాడడం జరిగింది. ప్రిన్సిపాల్ ఇక్కడ ఎటువంటి ఫుడ్ పైసనింగ్ కాలేదని దాటిపోయే మాటలు చెబుతూ మాట్లాడడం మాట్లాడారన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడడంతో విద్యార్థులు నిన్న కొంతమంది విద్యార్థులు అవస్థకు గురై ఇంటికి వెళ్లిపోయారని తెలిపారు. హాస్టల్లో ఫుడ్డు, వాటర్ స్ప్రెషలిస్ట్, ఫ్యాన్స్ , స్విచ్ బోర్డ్ పడిపోయాయని అవి తెరిచి ఉండడంతో ఎవరికి ప్రమాదం జరుగుతూ తెలువని పరిస్థితి ఏర్పడిందన్నారు. భోజనంలో నాణ్యత లేదని ఇలాంటివి ఏమి బాగాలేవు అని విద్యార్థులు తెలిపారు.హాస్టల్ చుట్టూ పిచ్చి మొక్కలు ఉండడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. స్నానాలకు బట్టలు ఉతికే ప్రదేశంలో పైపులు లేవు, నల్ల లేవు, బాత్రూంలో దుర్వాసన వెలువడుతుందని అన్నారు.ప్రతిరోజు ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తంచేశారు.వెంటనే వార్డెన్ సంగీతను, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ లపై చర్యలు తీసుకోవాలని పిల్లలకు న్యాయం చేయాలని కోరారు. నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని, మెనూ మెనూ ప్రకారం విద్యార్థులకు అందవలసిన ప్రతి ఒకటి అందించాలని ఆయన డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి నిఖిల్, సతీష్ పాల్గొనడం జరిగింది.

## గొల్ల ప్రభాకర్ ను పరామర్శించిన తోటి యూనియన్ సభ్యులు



**అందోలు, నవంబరు09 (ప్రజాజ్యోతి):**

ప్రైవేట్ అగ్రికల్చర్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు గొల్ల ప్రభాకర్ ను ఆ యూనియన్ సభ్యులు పరామర్శించి ఆర్థిక సాయం అందజేసారు. అందోలు నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి కి చెందిన ప్రైవేట్ అగ్రికల్చర్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు గొల్ల ప్రభాకర్ సతీమణి రేణుక ఇటీవల అకాల మరణం చెందడంతో శోకసంద్రంలో ఉన్న ఆ కుటుంబాన్ని యూనియన్ సభ్యులు శనివారం కలిసి పరామర్శించారు. ప్రభాకర్ కు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేసారు. కార్యక్రమంలో యునియన్ గౌరవ అధ్యక్షులు సుధాకర్, అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు ఆనంద్ స్వామి, ప్రధాన కార్యదర్శి మహాలింగం, కోశాధికారి పెంటయ్య, సలహాదారు భీమ్ సింగ్, బసవరాజ్ స్వామి, మోహన్ రావు, ఆంజనేయులు, మహేందర్, నర్సింలు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## సర్వేలో ఎన్యూమరేటర్లు తప్పులు లేకుండా నమోదు చేయాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి )**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లు ఎలాంటి తప్పులకు తావు లేకుండా పూర్తి వివరాలు నమోదు చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.శనివారం మెదక్ పట్టణంలో వెంకట్రామ నగర్ కాలనీ మరియు హావేలీఘనపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పర్యటించి కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను పరిశీలించి మొదటి రోజు వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎన్యూమరేటర్లను కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు మరియు ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో 6, 7, 08, తేదీలలో 02 లక్షల 20 వేల ఇండ్ల జాబితా నమోదు చేయడం జరిగిందని, ఈ రోజు నుండి కుటుంబ సర్వే ప్రారంభించడం జరిగిందని జిల్లా వ్యాప్తంగా 1600 మంది ఎన్యుమరేటర్లు 170 మంది సూపర్వైజర్లు ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్స్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారని, మీ ఇంటికి వచ్చినప్పుడు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, పట్టాదారు పాస్ పుస్తకం సమగ్ర సమాచారం అందించి సహకరించగలరని చెప్పారు ప్రజలందరూ ఈ సర్వేపై ఎటువంటి అపోహలు నమ్మవద్దని ఈ సర్వే ప్రక్రియతో ప్రభుత్వ విధానాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయడం సాధ్యమవుతుందనీ పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధికి సర్వే ఎంతగానే ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సర్వే సమాచారం అంతా గోప్యంగా ఉంచడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారులు మున్సిపల్ కమిషనర్ల పరిధిలో భద్రపరిచి డేటా ఎంట్రీ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు పాఠశాల సమయం ముగిసిన తర్వాత సర్వేలో పాల్గొనాలని అన్నారు. ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా దాదాపు 56 అంశాలతో కూడిన వివరాలను పొందుపరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బీఐ, హైదరాబాద్ సర్కిల్ కస్టమర్లకు అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలను చేపడుతోంది

సైబర్ సెక్యూరిటీ అవగాహన, పెరుగుతున్న సైబర్ బెదిరింపుల పట్ల అప్రమత్తంగా ఉండటం మరియు సైబర్ మోసం నుండి తమను తాము రక్షించుకోవడం, వారి ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఆధారాలను భద్రపరచడం మరియు ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఖాతాదారుల్లో ఒకరిపై సైబర్ మోసం దాడిని నివారించింది. శ్రీమతి %వాదీ×, ఞా.జ%. గార్డ్స్ బ్రాంచ్‌లోని సూర్య స్వాతి ద్వాదశి సిబ్బంది ఈరోజు ఒక కస్టమర్‌కి రూ.13 లక్షలు ఆదా చేశారు. కస్టమర్ గత నాలుగు రోజుల నుండి డిజిటల్ అరెస్ట్ బెదిరింపులో ఉన్నారు మరియు నిన్న అతను ఇతర బ్యాంకుకు నిధుల బదిలీ కోసం బ్రాంచ్‌ని సందర్శించారు. కస్టమర్ ఒత్తిడికి లోనవుతున్నాడని మరియు అతని వాట్సాప్‌లో నిరంతరం ఎవరితోనైనా మాట్లాడుతున్నాడని గమనించడం ద్వారా, బ్యాంక్ సిబ్బంది అతను సైబర్ దాడికి గురవుతున్నట్లు గ్రహించి బ్రాంచ్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. బ్యాంకు సిబ్బంది నుండి నిరంతర అభ్యర్థనల తర్వాత కూడా, కస్టమర్ వినడానికి ఇష్టపడలేదు మరియు నిధుల బదిలీ కోసం పట్టుబట్టారు. కానీ బ్యాంకు సిబ్బంది చాకచక్యంగా నిన్న, ఈరోజు నిధుల బదిలీకి జాప్యం చేశారు. ఖాతాదారుడు ఈరోజు మళ్లీ నిధుల బదిలీ కోసం బ్యాంకుకు వచ్చారు. బ్రాంచ్ మేనేజర్ మిస్టర్. కమలాకర్ తాను సైబర్ క్రైమ్ బాధితుడని, మోసగాడి బెదిరింపులకు లొంగవద్దని కస్టమర్‌ని ఒప్పించారు.ఈ సంఘటన గురించి బ్రాంచ్ మేనేజర్ సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించారు మరియు చివరకు కస్టమర్ ఖాతా నుండి నిధుల బదిలీని నివారించారు. కస్టమర్ ఎట్టకేలకు తాను సైబర్-దాడిలో ఉన్నానని గ్రహించి, సహాయం చేసినందుకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. బ్యాంక్ సిబ్బంది సైబర్ నేరాన్ని నివారించి, కష్టపడి సంపాదించిన ఖాతాదారుని డబ్బును ఆదా చేశారు.ఏదైనా సైబర్ సెక్యూరిటీ సంబంధిత ఆందోళనలు మరియు సైబర్‌క్రైమ్‌లు లేదా మోసం సంఘటనల కోసం తక్షణమే 1930లో రిపోర్ట్ చేయడం ద్వారా తమ కస్టమర్‌లలో ఎవరైనా ఏదైనా అనుమానాస్పద లావాదేవీలు/కార్యకలాపాలను నివేదించడం యొక్క ప్రాముఖ్యతను బ్యాంక్ పునరుద్ఘాటిస్తుంది. వినియోగదారులు అధికారిక ప్రభుత్వ పోర్టల్ - www.cybercrime.gov.inలో కూడా ఫిర్యాదు చేయవచ్చు.

## కర్ణాటక రాష్ట్రంలో రోడ్డు ప్రమాదం

### -సహాయక చర్యల్లో పాల్గొన్న కరన్ కోట్ పోలీసులు
### -అభినందించిన పోలీసు ఉన్నతాధికారులు

**తాండూర్ నవంబర్ 9 ప్రజా జ్యోతి:**

కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయలకు గురైన క్షతగాత్రులకు వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి నేతృతంలో సహాయక చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళితే కర్ణాటక రాష్ట్రం కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రం వనపర్తికి చెందిన రాఘవ కృష్ణ, సంగీత భార్యాభర్తలు అదేవిదంగా రాఘవేందర్, భాను ప్రసాద్ అనే నలుగురు వ్యక్తులు టీఎస్ 08 ఈపి 2030 గల వాహనంలో ఘూన్గాపూర్ వెళ్ళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన బులేరో నంబర్ కేఏ 32 డి 9445 వాహనం ఎదురుదురుగా ఢీకొనడంతో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారనే విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్, మల్టీజోన్ ఐజీపీ సత్యనారాయణ ఐపీస్ వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డిఐపీస్ ల ఆదేశానుసారం



బాధితులకు సహాయక చర్యలు చేపట్టేందుకు తెలంగాణ పోలీసులు పాల్గొన్నారు. ప్రమాద స్థలానికి చేరుకున్న కరన్ కోట్ పోలీసులు అక్కడి పోలీస్ అధికారులతో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు మృతి చెందిన వ్యక్తులను బంధువులకు అప్పగించేందుకు సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది. దీంతో క్షతగాత్రులకు చెందిన కుటుంబ సభ్యులు బంధువులు తెలంగాణ పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మత్స్య కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి...





**అల్లాదుర్గం నవంబర్ 09 (ప్రజాజ్యోతి)**

మత్స్య కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని పెద్ద పటేల్ చెరువు లో మత్స్యకారులకు 100% సబ్సిడీతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నాసిరకం చేప పిల్లలను పంపిణీ చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం పాట పడుతున్నట్టు తెలిపారు. చెరువులు ఆలస్యంగా నిండడంతో చేప పిల్లలు వేయడం కొంత ఆలస్యం అయిందన్నారు. అల్లాదుర్గం పెద్ద పటేల్ చెరువులో 1 లక్ష 11 వేల 230 చేప పిల్లలను వదలడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి అన్నారు. వీటిని ముదిరాజ్ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం ఉచితంగా పంపిణీ చేసిన చేప పిల్లలు చెరువులో వదలడం వల్ల ఇవి పెరిగి పెద్దగా కాగానే వీటితో మత్స్య కార్మికులకు ఆర్థికంగా ఉపాధి లభిస్తుందని ఆయన అన్నారు. అందువల్ల మత్స్య కార్మికులు వీటిని సద్వినియోగపర్చుకొని లబ్ధి పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి భరత్, మండల ఏఈఓ అమృత్, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు రామకృష్ణయ్య,మత్స్యశాఖ డైరెక్టర్ లు అంజయ్య, అక్షయ్, అల్లాదుర్గం మత్స్యశాఖ అధ్యక్షులు కనకంటి భూమయ్య, మత్స్యశాఖ సభ్యులు మురాడి రాములు, బుడాల యాదయ్య, కళాయి వెంకటేశం, గోడ్ల సాయిలు, నీళ్ల వీరేశం, అరిగే నర్సింలు, దొంత లక్ష్మయ్య, కాటి లక్ష్మణ్, నీళ్ల బేతయ్య, గోండ్ల బాలయ్య, కాంగ్రెస్ నాయకులు బాలకిషన్, సదానందం, బేతయ్య, మత్స్యశాఖ సిబ్బంది యాదగిరి, బాలాజీ, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య శాఖ పరిశ్రమ ముంచింది గత బిఆర్ఎస్ ప్రభుత్వమే

**-మత్స్యశాఖ సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్**

**నారాయణఖేడ్, నవంబర్ 9 ప్రజా జ్యోతి:**

మత్స్యశాఖ పరిశ్రమ మరియు మత్స్యశాఖ కుటుంబాల నిండా ఉంచింది గత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని మత్స్య శాఖ సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో 571 మంది మత్స్యకారులు చనిపోతే కనీసం వారికి భీమ ఇవ్వకుండా ఆ కుటుంబానికి ఆదుకో కుండా నీట్టు నిలువునా ముంచి రోడ్డు మీద పడేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. మత్స్య శాఖ పరిశ్రమంలో గత ప్రభుత్వం వేలకోట్ల కేటాయించినప్పటికీ ఆ శాఖ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ మంత్రి హరీష్ రావు ఇద్దరు కలిసి వేల కోట్లు దోచుకున్నారని అన్నారు. మత్స్య శాఖలో ఒక్క రూపాయి లేకుండా కల్వకుంట్ల కుటుంబం దోచుకుందని దుయబెట్టారు. రానున్న రోజుల్లో మాజీ మంత్రి హరీష్ రావు తలసాని శ్రీనివాస్ యాదవ్ జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. తిన్న అవినీతి సొమ్ము అంత కక్కిస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ బీసీల పక్షపాతి మరియు మత్స్యకారుల పక్షపాతి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని



అన్నారు. గత ప్రభుత్వం మత్స్యశాఖ పట్టించుకున్న పాపాన పోలేదని, ముచ్చి 11 నెలల లోనే రెండో విడత చేపలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో మత్స్యకారులను ప్రోత్సహించడం కాకుండా వారికి వాహనాలు, మార్కెట్లో స్వయంగా అమ్ముకునే విధంగా ప్రోత్సహిస్తామని తెలిపారు. మాట ఇస్తే తప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తప్పకుండా మత్స్యకారులను ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, వైస్ చైర్మన్ శంకర్ సెట్, కౌన్సిలర్లు సద్దాం, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఫుట్బాల్లో యువ జ్యోతి క్రీడాకారుల ప్రభంజనం

**-గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రీడలకు యువజ్యోతి క్రీడాకారులు**

**-రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి ఫుట్బాల్ లో వరుసగా యువజ్యోతి క్రీడాకారు లు**

**రామాయంపేట నవంబర్ 9**

ప్రజా జ్యోతి గత ఆరు సంవత్సరాలుగా ఫుట్బాల్ అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ లో తర్ఫీదు పొందుతున్న అండర్ 12 అండర్ 14,,, 17 యువజ్యోతి ఫుట్బాల్ అకాడమిక్ క్రీడాకారులు ప్రభంజనాలు సృష్టిస్తున్నారు . వరుసగా నాలుగు సంవత్సరాల నుండి అసోసియేషన్ యువజ్యోతి క్రీడాకారులు ఫుట్బాల్ క్రీడల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి లకు ఎంపిక కావడం జరుగుతున్నది ముచ్చటగా మూడవసారి యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ క్రీడాకారుడు శరత్చంద్ర బులెట్ రెండు జాతీయ ఫుట్బాల్ అండర్ 14 లో ప్రాతినిధ్య వహించడంతోపాటు శుక్రవారం జరిగిన మెదక్ ఎస్ జి ఎఫ్ జిల్లా నుండి



ఫుట్బాల్ నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది అతనితోపాటు భాను మనోహర్ క్రీడాకారుడు రాష్ట్రస్థాయి మహబూబ్నగర్ జిల్లా వనపర్తి లో జరగనున్న రాష్ట్రస్థాయి ఫుట్బాల్ క్రీడలకు ఎంపిక కావడం పట్ల మెదక్ ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ నాగరాజు రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరాజా గౌడ్, మెదక్ ఫుట్బాల్ స్టేడియం గర్ల్స్ కోచ్ భాగ్యమ్మ ప్రకాష్ రామాయంపేట యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ కోఆర్డినేటర్ కోచ్ సత్యనారాయణ అభినందనలు తెలియజేశారు

# ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుంది ...

**-ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**

రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు. శనివారం నాడు పెద్ద శంకరంపేట మండలం జూకల్ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మత్స్య సహకార సంఘం సమైక్య లిమిటెడ్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శ కాల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తరలింపుకు తగు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఎవరు కూడా అదైర్య పడకుండా పండించిన ప్రతి గింజను చివరి వరకు కొనుగోలు




చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి, తహసిల్దార్ గ్రేసీబాయి, ఎస్సై శంకర్, ఐకెపి ఎపిఎం గోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్, సురేందర్ రెడ్డి, నారాగౌడ్, రాజన్ గౌడ్, కుంట్ల రాములు, రాజశేఖర్ రెడ్డి, సంగమేశ్వర్, రాజు, పెర్మల్ గౌడ్, గోవిందరావు, ఆర్ఎన్ సంతోష్, తదితరులు ఉన్నారు.

# రైతులు మేలు జాతి పశు సంపద పెంచాలి

**-నాణ్యమైన పాలను అందరు వాడాలి**

**-మండల పశు వైద్యులు డా.ముస్తాక్ అలీ**



**కంగ్టి,నవంబర్ 9 (ప్రజాజ్యోతి )**

రైతులు మేలుజాతి పశు సంపద పెంపు కోసం కృషి చేయాలని తద్వారా వారి కుటుంబాలకే కాకుండా సమాజానికి మేలైన పాలను అందించే బాధ్యత మనపై ఉందని కంగ్టి మండల పశు వైద్యఅధికారి డా ముస్తాక్ అలి అన్నారు.శనివారం నాడు జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో కంగ్టి మండలం బోర్గి గోపాల మిత్ర పరిధిలోని జీరిగి తండాలో ఉచిత పశు వైద్య శిభిరం నిర్వహించారు.ఈ సందర్బంగా అయన రైతులతో మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నేడు మన పాడి పశువులు తగ్గడం తో మనము రోజు వాడుతున్న ప్యాకెట్ పాలు నాణ్యవంతం కావని అవి కల్తీ పాలు వాటి వల్ల ఆరోగ్యానికి హాని అని అన్నారు.పాడి రైతులు పశు పెంపకంలో తగిన మేలుకవలు పాటించి మేలు జాతి పాడి పశుసంపద పెంచాలని దీని ద్వారా మేలైన పాడి రావడమే కాకుండా సమాజానికి మంచి పాలను అందించినవారు అవుతారని అన్నారు.రైతుకు పంటతో పాటు పాడి కూడా సహాయ పడుతుంది కాబట్టి రైతులు తమ పశువుల ఏదను సకాలంలో గుర్తించి స్థానిక గోపాల మిత్ర ధ్వారా కృత్రిమ గర్భాధరణ టీకాలు వేయించాలని అన్నారు. ఇప్పుడు ఉన్న దూడలకు సకాలంలో అంతర బావ్య పరాన్న జీవుల నివారణకు మందుల వాడి వాటి పోషణ పై తగు జాగ్రతలు తీయిసుకుంటే నేటికి అవి మంచి పాడి పశువులు అవుతాయి కాబట్టి రైతులు స్థానిక గోపాల మిత్ర సేవలు వినియోగించు కోవాలని అన్నారు. ఈ సందర్బంగా తండాలో 28 పశువులకు సాధారణ చికిత్సలు 8 పశువులకు గర్భస్త పరీక్షలు.3 పశువులకు కృత్రిమ గార్భాదారణ టీకాలు 32 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కారెడ్డి, వీఏ సూర్యకాంత్, గోపాల మిత్రలు షేక్ మోహినొద్దీన్,జాదవ్ మోహన్,రాజేందర్,అలీమ్, సుమంత్,పాడి రైతులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే పరిశీలనలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాణిక్ రావ్ పాటిల్



**నాగల్గిద్ద నవంబర్ 09 ప్రజాజ్యోతి:**

నాగలిగిద్ద మండలం ముక్తపూర్ గ్రామంలో శనివారం సమగ్ర కుటుంబ సర్వేను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిలో భాగంగా సామాజిక,ఆర్థిక,ఉపాధి, రాజకీయ కులగణనతో ప్రభుత్వానికి పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ కులగణన సర్వేలో భాగంగా అందరూ అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేరికార్ రమేష్, ముక్తపూర్ సూపర్వైసర్ శంకర్, ఉపాధ్యాయులు సంగమేశ్వర్ తదితరులు ఉన్నారు.

# కుల గణన కుటుంబ సర్వేలో ప్రజలు సహకరించాలి

-ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



కంగ్టి, నవంబర్ 9(ప్రజాజ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక ఉపాధి రాజకీయ ఆర్థిక విద్య కుల గణన సర్వే ను ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శనివారం కంగ్టి మండల పరిధిలోని గాజులపాడ్, రాజారాం తండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వేలో అధికారులకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు .పూర్తిస్థాయిలో కుటుంబ వివరాలను నమోదు చేయాలని అన్నారు. అదేవిధంగా ఇప్పటికే ఉపాధి కొరకు వలస వెళ్లిన ఆయా గ్రామాల ,తండాల ప్రజలను గుర్తించి వారి వివరాలు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు వారి వివరాలను సేకరించాలని కోరారు. యుద్ధ ప్రాతిపదిక జరిగే ఈ సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా పాల్గొని తెలంగాణ రాష్ట్రంలోని నారాయణఖేడ్ నియోజకవర్గం రోల్ మోడల్ అయ్యే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలని ఆకాంక్షించారు. అనంతరం రాజారాం తండాలో భవానీ మందిరంలో భవాని మాత ఆలయంలో ప్రత్యేకంగా పూజలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్ల చంద్రశేఖర్ రెడ్డ, సిడిపి చైర్మన్ షాదుల్ సాబ్ , దామ నాగన్న, మాధవరావు, సర్దార్ నాయక్, మనోహర్ ,మస్తాన్, సురేష్ పాటిల్, శివాజీ పాటిల్, బాబు, కాశీనాథ్ పాటిల్, గౌస్, జ్ఞానేశ్వర్ పాటిల్, విట్టల్ పాటిల్, దీపక్ రావు, సాయిలు, భీమ్రావు, మారుతి, రామన్న , నాందేవ్, తులసిరావు, ప్రేమ్ దాస్, చాకలి దండ శంకర్ ఉపేందర్ రెడ్డి, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరి చొరవతోనే చేర్యాల కోర్టు ఏర్పాటుపూర్తి

-కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షుడు అందె నాని బాబు

చేర్యాల ప్రజాజ్యోతి :

జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చొరవతోనే చేర్యాలకు కోర్టు ఏర్పాటుపూర్తి అయ్యిందని కాంగ్రెస్ చేర్యాల మండల సోషల్ మీడియా అధ్యక్షుడు అందె నాని బాబు అన్నారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కొమ్మూరి చేర్యాల ప్రాంత బిడ్డగా ఈప్రాంత భౌగోళిక రాజకీయ, సామాజిక పరిస్థితుల తెలిసిన గొప్ప ప్రజా నాయకుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అని అన్నారు. గత10 సంవత్సరాల కాలం అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కోర్టు తీసుకురాలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కోర్టు స్టాప్ జీవో వచ్చిందన్నారు. కొంతమంది బీఆర్ఎస్ నాయకులు కోర్టు తామే తెచ్చామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉండి ఈ ప్రాంతాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా ఇటువైపు కన్నెత్తి కూడా చూడలేదని విమర్శించారు. నేడు కల్లబొల్లి మాటలతో నేనే మంజూరు చేపించానని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఈ ప్రాంతానికి బీఆర్ఎస్ పార్టీ చేసింది శూన్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడే పార్టీ అని కోర్టు మంజూరు చేసిన విధంగా చేర్యాల రెవెన్యూ డివిజన్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు.

# రైతు గర్జన విజయవంతం





-మూసి కన్న రేవంత్ నోరు అబద్దాల కంపు

-బిఆర్ఎస్ ప్రజల పక్షాన ఉంటది

-సర్వే కు వచ్చినోళ్లకు రుణమాఫీ చేయమని సర్వే లో రాయించండి

-మూసీ మురికికి కారకులు కాంగ్రెస్, టిడిపి నేతలు

-ఎప్పుడూ ఎన్నికలు వచ్చిన వంద సీట్లు గ్యారెంటీ

-మొద్దు నిద్ర పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరవాలి

-రైతు గర్జన లో మాజీ మంత్రి హరీష్ రావు

కొల్చారం( ప్రజాజ్యోతి )

సిం ఖుర్చీ కి విలువలేకుండా చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోయి లేకుండా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు దుయ్యబట్టారు.

రైతుల ధాన్యం ఎప్పుడూ కొంటారో చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం కొనక పోవడంతో రైతులు దాన్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రం కొల్చారంలో నర్సాపూర్ శాసనసభ్యులు సునీతా లక్ష్మారెడ్డి అధ్యక్షతన చేపట్టిన బిఆర్ఎస్ రైతు గర్జన కు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్యేలు,చింత ప్రభాకర్, మాణిక్ రావు,ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, యాదవ రెడ్డి,దేశపతీ శ్రీనివాస్,బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్ లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాటాడుతూ మూసి మురికి కన్నా బూతుపురాణం మాట్లాడడంలో రేవంత్ రెడ్డి నోటి కంపు ఎక్కువని విమర్శించారు.రాష్ట్ర ప్రజలకు మార్గదర్శకంగా ఉండాల్సిన నాయకుడు సోయి లేకుండా మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు. మొద్దు నిద్ర పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరవాలన్నారు. రైతు బంధు, రుణ మాఫీ, ధాన్యం కొనుగోళ్ళ కోసం రైతు దీక్ష చేస్తున్నాం. తెలంగాణకు కొనుగోళ్ళ కోసం రైతు దీక్ష చేస్తున్నాం.తెలంగాణ కు జరుగుతున్నా అన్యాయాన్ని ఎత్తి చూపెందుకే రైతు దీక్ష చేపట్టమని పేర్కొన్నారు. ఎన్నికల్లో చెప్పని ఎన్నో హామీలు నెరవేర్చిన ఘనత కేసీఆర్ ది ఐతే ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా మహారాష్ట్ర ఎన్నికలలో రేవంత్ రెడ్డి అమలు చేశామని చెప్పడం సిగ్గుచేటని ఏద్దేవా చేశారు.రైతు భాంధవుడు సీఎం మా కెసిఆర్ అంటూ ఇతర రాష్ట్రాల్లోనూ అభీవర్ణించిన తీరును గుర్తు చేశారు.కల్లాల వద్దకు సీఎం, మంత్రులు రావాలి.. రైతుల గోస తెలుస్తది రైతు భరోసా ఇచ్చే దాక కాంగ్రేసోళ్లను నిలదీయండి రైతులు రోడ్ల మీద.. మంత్రులు గాలిమోటార్లలో గాలిలో తిరుగుతూ విహార యాత్రలు చేస్తుంద్రు రేవంత్ కు మహారాష్ట్ర కు డబ్బు మూటలు పంపేపనిలో ఉన్నారు.డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని చెప్పి మోసం చేసాడని ఆరోపించారు.రుణమాఫీ చేయలేదని అడిగితె దేవుళ్ళ మీద ఓట్లు పెట్టిన చరిత్ర రేవంత్ దని దుయ్యబట్టారు.దేశంలో దేవుణ్ణి మోసం చేసిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యణించారు.రేవంత్ రెడ్డి వచ్చాక గ్యారెంటీ లకు, బాండ్ పేపర్లకు విలువ లేకుండా పోయిందన్నారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసింద్రు కాంగ్రెసొళ్ళని పాతర వేయాలని పిలుపు నిచ్చారు.

100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ కే దక్కిందన్నారు.బిఆర్ఎస్ పార్టీ కొట్లాడితేనే కొంత నైనా రుణమాఫీ అయిందని తెలిపారు.పంద్రాగస్టు లోపల రుణమాఫీ చేస్తానని నాతో ఛాలెంజ్ విసిరి ఏమైందన్నారు. ఇండ్లు ఎక్కడ కులగొట్టింద్రు అక్కడ నుండి పాదయాత్ర స్టార్ట్ చేద్దాం రా రేవంత్ రెడ్డి అంటూ హరీష్ రావు సవాల్ విసిరారు.ఆంధ్ర బాబుల బ్యాగులు మోసి తెలంగాణ ఉద్యమ కారులమీద తుపాకీ పెట్టిన రేవంత్ మాకు నీతులు చెప్పేది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.నీ సవాల్ కు నేను రేడి ఎక్కడ ఇండ్లు కూలగోడితే అక్కడ నుంచి చేద్దాం రేవంత్ రెడ్డి డైవర్శన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు.రేవంత్ ది తిట్లు అయితే బిఆర్ఎస్ ది కిట్ల సర్కార్ అని విమర్శించారు.అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా రైతుబంధు ఇవ్వలే మూసీ మురికి కంటే రేవంత్ నోటి కంపు ఎక్కువగా ఉందని పేర్కొన్నారు.మాటలు కాదు ప్రజలకు చేతలు చూపించు అని మండి పడ్డారు.రేవంత్ అందితే జుట్టు.. లేదంటే అబద్దాలు మాట్లాడుతుండు అని తెలిపారు.కాంగ్రెస్ గ్యారెంటీల గారేడీ అర్థమైంది.. మహారాష్ట్ర లోనూ ఓటమి తప్పదని అన్నారు.నమ్మి కాంగ్రెస్ కు ఓటేస్తే మోసం చేశారు.పత్తి రైతుకు మద్దతు ధర రావట్లేదన్నారు. ఎందుకు విజయోత్సవం చేయాలి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలుపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున గౌడ్ , బట్టి జగపతి,మాజీ లు ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్, యువత అధ్యక్షులు సంతోష్ రావు, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఎండుగుల కృష్ణ ,సిడిసి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్, అరిగె రమేష్ స్థానిక మాజీ సర్పంచ్ ఉమా రాజా గౌడ్, సొసైటీ చైర్మన్ ఎన్ మనోహర్ వైస్ చైర్మన్ రాజా గౌడ్, మాజీ ఎంపీటీసీ భాగ్యలక్ష్మి సిద్ధిరాములు ఉదయ వేమారెడ్డి ముత్యం ప్రవీణ్ కుమార్ విష్ణువర్ధన్ రెడ్డి యువ నాయకులు రవితేజ రెడ్డి సాయిబాబా గౌడ్ ఆంజనేయులు ఆరె రవీ రావు,రంగారెడ్డి కే యాద గౌడ్ గౌరీ శంకర్ మాజీ సర్పంచ్ గోదావరి వెంకటేశం గుప్తా జంగిటి పోచయ్య మాజీ ఉప సర్పంచ్ చెన్నయ్య వినోద్ నాయక్ పి వెంకటేశం మాజీ ఉపసర్పంచ్ సిహెచ్ రాములు గ్యాస్ కృష్ణ ఎండి ఖదీర్ పి నర్సింలు ఎల్ శ్రీను నాయక్ వివిధ హొదాలో ఉన్న ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్

బొంరాస్ పేట్ నవంబర్ 9 ప్రజా జ్యోతి:

బొంరాస్ పేట్ మండల పరిధిలోని తుంకిమెట్ల పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఓటరు కంపైనింగ్ డే కార్యక్రమాన్ని జిల్లా ఆత్మ కలెక్టర్ లింగ్య నాయక్ శనివారం రోజు స్థానికని ఎమ్మార్వో పద్మావతి ఆధ్వర్యంలో సందర్శించారు. అదనపుకలెక్టర్ మాట్లాడుతూ18 సంవత్సరాల నిండిన వాళ్లు ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం రేపు కూడా కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్వై సరిత, గ్రామపంచాయతీ సిబ్బంది, ఏఎంసీ మెంబర్ మల్లేష్ పాల్గొన్నారు.



# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వం**
**-ఆర్ గ్యారంటీ లు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం**
**-రైతు భరోసా ఇవ్వడంలో ఘోరంగా ప్రభుత్వం విఫలం**
**-కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగలడం ఖాయం**
**-వీర నగర్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామి**

**రాయపోల్ నవంబర్ 9 ప్రజా జ్యోతి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఎన్నో అమలుగాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చారని ఇప్పుడు హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని రాయపోల్ వీర నగర్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామి శనివారంఅన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజులలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అమలు గాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మూసీ ప్రక్షాళన, హైడ్రా కూల్చివేతలు అంటూ కాలయాపనం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీలను నాయకులను తిట్టడమే పనిగా పెట్టుకుని రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 4 వేల పెన్షన్ ఇస్తామని, 2వేల పెన్షన్ కూడా సరిగ్గా ఇవ్వడం లేదన్నారు. రైతు భరోసా 15 వేలు ఇస్తామని రెండు పర్యాయాలు ఇవ్వకుండా ఎగొట్టారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇప్పటివరకు పూర్తి చేయలేదన్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి బంగపాటు తప్పదనే ఉద్దేశంతో సంవత్సరం గడిచిన ఎన్నికల నిర్వహించడం లేదన్నారు. కులగణన, సమగ్ర కుటుంబ సర్వే అంటూ మరింత ఆలస్యం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులులేక గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, కనీసం చెత్త సేకరణ కూడా క్రమంగా జరగడం లేదన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మధ్యాహ్నం పూట నిర్వహించడం వలన గ్రామాలలో ప్రజలు ఇండ్లలో ఎవరు ఉండరని ఎందుకంటే గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ప్రజలందరూ వ్యవసాయ పనులకు వెళ్లిపోతారు. అలాంటప్పుడు ప్రభుత్వం చేపట్టే సర్వే విజయవంతం కాదన్నారు. ఉదయం పూటనే సర్వే సర్వే నిర్వహించాలని ఆయన అన్నారు.



# శివ్వంపేట ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా బాసంపల్లి నర్సిములు గౌడ్.

**-అబ్దుల్ అజీజ్ ను అధ్యక్షులుగా తొలగిస్తూ ప్రెస్ క్లబ్ తీర్మానం..**
**-ప్రెస్ క్లబ్ తో అబ్దుల్ అజీజ్ కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టికరణ..**

**శివ్వంపేట ప్రజాజ్యోతి**

శివ్వంపేట నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బాసంపల్లి నర్సిములు గౌడ్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కొద్దిరోజుల పాటు వ్యవహరించిన అబ్దుల్ అజీజ్ ను ప్రధానకార్యదర్శిగా ఉన్న గోవింద్ చారిని,తొలగిస్తూ,,,,,ప్రెస్ క్లబ్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.నూతన ప్రెస్ క్లబ్ తో అబ్దుల్ అజీజ్ కు,గోవింద్ చారికి ఎలాంటి సంబంధం లేదని నూతన అధ్యక్షులు బాసంపల్లి నర్సిములు శనివారం స్పష్టం చేశారు.నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సిములు గౌడ్, ఉపాధ్యక్షులుగా రాజీపేట నగేష్, ప్రధానకార్యదర్శిగా బాలు నాయక్,



కోశాధికారిగా రాజీపేట శ్రీకాంత్, సలహాదారులుగా ఖదీర్, కార్యవర్గసభ్యులుగా కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్,వడ్ల పద్మాచారి, కొండ సంపత్,బోయిని ప్రవీణ్ ఎన్నికయ్యారు.ఈసందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సిములు గౌడ్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం వార్తల రూపేణా ప్రతినిత్యం కృషి చేస్తమని ఆయన అన్నారు.తన ఎన్నికకు సహకరించిన ప్రెస్ క్లబ్ సభ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి నవంబర్09 (ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో శివా రెడ్డి పేట్ గ్రామం నందు 133, 134 పోలింగ్ స్టేషన్ లను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పక ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటరు లిస్ట్ లో మార్పులు చేర్పులు తదితర అంశాల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో బి ఎల్ ఓ అధికారులు సిద్ధంగా ఉంటారని ఆయన తెలిపారు. ఓటర్ గా నమోదుకు శని, ఆదివారాలలో బూత్ స్థాయిలో ప్రత్యేక క్యాంప్ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జనవరి 1, 2025 నాటికి 18 సం.లు నిండిన ప్రతి అర్హులైన వారు ఓటర్ గా నమోదు చేసుకోవడానికి మరో అవకాశం అని,ఓటర్ జాబితా లో తమ పేరు ఉందో ఓటర్ చెక్ చేసుకొని,ఓటర్ గా పే రు లేకుంటే ఫారం 6 ద్వారా పోలింగ్ బూత్ లో ఉన్న బి.ఎల్.ఓ దగ్గర నమోదు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ బూత్ లలో బూత్ స్థాయి అధికారులు ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు .అన్ని పోలింగ్ బూత్ లలో ఫారం 6,7,8,8ఎ దరఖాస్తులు బి.ఎల్.ఓ.ల దగ్గర



అందు బాటు లోవుంటాయని అన్నారు. 18 సం.లు నిండిన వారు రెండు కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లు,నివాస,వయస్సు ధృవీకరణ పత్రం తీసుకొని రావాలని అన్నారు. ఆన్ లైన్ లో www.nvsp.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఓటర్ నమోదు సమాచారం కొరకు 1950 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలుసు కోవచ్చని ఆయన తెలిపారు. ఈ పోలింగ్ స్టేషన్ పరిది లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, లిస్ట్ లో ఏవైనా మార్పులు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, తహసీల్దార్ లక్ష్మి నారాయణ, బి ఎల్ ఓ లు స్వరూప, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాల భూపాల్ కు పరామర్శ



**సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి :**

దళిత నేత ముత్యాల భూపాల్ కు పరామర్శ దళిత ఉద్యమ నాయకుడు ముత్యాల భూపాల్ ను డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పరామర్శించారు. భూపాల్ తండ్రి ముత్యాల చిన్న బాలయ్య అనారోగ్యం తో మరణించారు. శనివారంనాడు జరిగిన అంతక్రియలలో శంకర్, వివిధ సంఘాల నాయకులు వేణు, కిరణ్ తదితరులు పాల్గోని బాలయ్య కు నివాళులు అర్పించి,కుటుంబానికి సంతాపం ప్రకటించారు.

## కుల గణన సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలి



**సిద్దిపేట( మిరుదొడ్డి) ప్రజాజ్యోతి :**

రాష్ట్ర ప్రభుత్వం చెపట్టిన సామాజిక కుల గణన సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. శనివారం నాడు ఆయన మిరుదొడ్డి లో విలేఖరులతో మాట్లాడుతూ సామాజిక,ఆర్థిక ,రాజకీయ ,విద్య ఉపాధి తదితర తమ వాస్తబ పరిస్థితులను సర్వే లో నమోదు చెసుకొవాలన్నారు. సర్వే ను సద్వినియోగం చేసుకొవాలన్నారు.దేశం లో ఒబిసి ల జనాభా లెక్కలు 1931 తర్వాత ఈ కులగణన ద్వారా వెల్లడవుతాయన్నారు. ఈ సర్వే ద్వారా ఎస్సి, ఎస్టీ బిసి అన్ని కులాల జనాభా లెక్కలు బయటపడుతాయన్నారు. కుల వివక్షకు గురవుతున్న దళితులు కుల వివక్ష, దేవాలయం లొకి ప్రవెశ నిరాకరణ, దాడుల వివరాలను సర్వే లో చెప్పాలని కొరారు. భూమి లేని కుటుంబాలు, ఉపాధి లేని యువత నిరుద్యోగం సర్వే లో వెల్లడించాలన్నారు. సామాజిక సర్వే ను డిబిఎఫ్ స్వాగతిస్తున్నదని, సర్వే సామాజిక న్యాయానికి నాంది పలుకతుందన్నారు.ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,జిల్లా నాయకులు పి.కిరణ్, లింగం తదితరులు లు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న సివిల్ న్యాయమూర్తి

**పాపన్నపేట,నవంబర్ 09(ప్రజాజ్యోతి):**

మెదక్ జిల్లా జూనియర్ సివిల్ న్యాయమూర్తి సిరి సౌజన్య శనివారం ఏడుపాయల వనదుర్గమ్మను దర్శించుకున్నారు. వీరికి ఆలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.



ఆర్చకులు పార్థివ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా మాస కల్యాణోత్సవం



రాయపోల్ నవంబర్ 9 ప్రజా జ్యోతి

దౌల్తాబాద్ మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతినెల రెండవ శనివారం నిర్వహించే మాస కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోశ్ఛరణాల మధ్య స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిపారు. స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించడంతోపాటు పల్లకి సేవ, అలంకరణ తదితర కార్యక్రమాలను ఆలయ పూజారి వెంకటేశం, ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్వహించారు. కళ్యాణోత్సవంలో గంప మమత- రవి దంపతులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పబ్బ మాధవి, పద్మ, శ్రావణి, అరుణ, వీరేశం, సతీష్, నరేష్, అశోక్, అంజయ్య, శివ, శ్రీనివాస్, చంద్రం, కిషన్, ఆలయ కమిటీ సభ్యులు శివరాములు తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన

### -గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి

రాయపోల్ నవంబర్ 9 ప్రజా జ్యోతి



శాంతిభద్రతలు పరిరక్షించడంలో పోలీసులు ప్రజలతో జవాబుదారితనంగా ఉండాలని సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రజలతో మర్యాదగా మెదలాలని గజ్వేల్ ఏసిపి కె. పురుషోత్తం రెడ్డి అన్నారు.శనివారం రాయపోల్ మండలం బేగంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. అందులో భాగంగా మొదటగా బేగంపేట్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఎసిపి సమక్షంలో సిబ్బందితో పరేడ్ నిర్వహించారు. అనంతరం ఎసిపి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. అలాగే పోలీస్ స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలతో న్యాయం కోసం పోలీస్ స్టేషన్ వచ్చే ప్రజలతో ముఖ్యంగా రిసెప్షన్ సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యలను విని వాటికి అనుగుణంగా చర్యలు తీసుకునే విధంగా చేయాలన్నారు. కేసులలో కన్విక్షన్ రేటును పెంచాలని సూచించడం జరిగింది. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించడం జరిగిందన్నారు. అలాగే సిబ్బంది యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బంది అందరూ క్రమశిక్షణతో ఉద్యోగం నిర్వర్తించాలని తెలియజేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలందించి పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంచే విధంగా ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట సీఐ షేక్ లతీఫ్, బేగంపేట్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ అమృత్, బేగంపేట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కు అండగా ఉంటాం ప్రతి అంశంపై ఉద్యమించేందుకు సిద్ధం

**-ఎమ్మెల్యే సునీత రెడ్డి**
**- ఆరంభం మాత్రమే ఇది అంత్తం కాదు**
**-మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి**
**- ప్రతిపక్షాలపై కేసులు ఢిల్లీకి సూట్ కేసులు**
**- ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్**



కొల్చారం( ప్రజాజ్యోతి )

రైతు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టే సమయం ఆసన్నమైందని నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఆరోపించారు. శనివారం నాడు మండల కేంద్రం కొల్చారం లో మండల కార్యాలయ సమీపంలో శనివారం నాడు ఏర్పాటు చేసిన రైతు గర్జనకు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు తరలివచ్చారు. ముఖ్య అతిథిగా సిద్దిపేట శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 9 లోగా ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటినీ 100 రోజులలో అమలు చేస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. రైతులు కల్లాలపై ఆరబోసిన వరి ధాన్యాన్ని నెల రోజులు గడుస్తున్నా కొనుగోలు చేయకుండా నిండా ముంచుతున్న కాంగ్రెస్ ను వదిలిపెట్టి ప్రసక్తే లేదని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీకి కేసీఆర్ కు నర్సాపూర్ ప్రజలు అండగా ఉంటారని మాకు అండగా ఉంటే చాలని ప్రతి అంశంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని సునీత రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ అలవికాని హామీలను ఇచ్చి మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. 60 సంవత్సరాలు గోసబడ్డ తెలంగాణను 14 నిరంతరం పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న కేసీఆర్ ఆరు నెలల్లోనే విద్యుత్తు వైద్యం రైతుబంధు రైతు భరోసా కల్యాణ లక్ష్మి వంటి పథకాలను అమలు చేసిన ఘనత కేసిఆర్ దేనని స్పష్టం చేశారు. దేశంలోనే 29 రాష్ట్రంగా అవతరించిన తెలంగాణను అన్ని రంగాలలో ముందుకు నడిపించిన నాయకుడు కెసిఆర్ మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆమె స్పష్టం చేశారు. అన్నం పెట్టే రైతన్నకు ఎన్నో రకాల ఆంక్షలు విధించి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర నష్టాల గురవుతున్నాడని ఆవేదన వ్యక్తం పర్చారు. సన్నారకానికి 500 బోనస్ ఇస్తామన్న ప్రభుత్వం సెంటీమీటర్ మిల్లీమీటర్ల తరహాలో సన్న బియ్యం కొలతలు పెడుతా మనడం సరైన విధానం కాదన్నారు. రైతులు పండించిన ప్రతి చివరి గింజను కొనుగోలు చేయాల్సిందేనని తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రారంభమైన ఈ రైతు గర్జన ఇది ఆరంభం మాత్రమే అంత్తం కాదని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు.అనంతరం ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ కరోనా సమయంలో సైతం కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు రైతు భరోసా వంటి పథకాలను అమలు చేస్తే దశదిశ లేని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదికొలే రైతుబంధు ఇవ్వలేదు ఇదే నా మార్పు అంటే అని ఆయన ప్రశ్నించారు. పొలాలు సాగు చేస్తున్న కౌలు రైతులకు సైతం రైతు బందు ఇస్తామని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పని అయిపోయిందని జోస్యం చెప్పారు. సెక్రటేరియట్ ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించకుండా అవమానపరిచిన ముఖ్యమంత్రి రేవంత్ అంటేనే బ్యాగుల బాబ్జి ప్రతిపక్షాలపై కేసులు ఢిల్లీకి సూట్ కేసులు అంటూ దేశపతి శ్రీనివాస్ దుయ్యబట్టారు. కెసిఆర్ పై ఎన్ని కుట్రలు చేసినా అంత ఎత్తు ఎదగలేదని గులాబీ జెండా కనిపిస్తే రేవంత్ లో వణుకు పడుతుందని పేర్కొన్నారు. హరీష్ రావు నిత్యం ప్రజల మధ్యలో ఉండే ఎదిగిన వ్యక్తి హరీష్ రావును ప్రజలు చూస్తే ఎనర్జీ - సీఎం రేవంత్ రెడ్డి ని చూస్తే ఎలర్జీ అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. తెలంగాణ ఉద్యమ ఆనవాళ్లు లేకుండా రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తూ న్నారని ఆరోపించారు. మూసి ప్రక్షాళన పునర్జీవనం కూల్చిన నిరుపేదలకు ఇల్లు కట్టించాలన్నారు. టిఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎప్పుడు ఏ నిరుపేదల ఇల్లు కూల్చిన దాఖలాలు లేవని అందుకే రేవంత్ అంటే విధ్వంసం కెసిఆర్ అంటే వికాసం అని దేశపతి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## కుటుంబ సర్వేలో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలి





**-జిల్లా కలెక్టర్ పదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ నవంబర్ 09 (ప్రజా జ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కచ్చితంగా సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని కలెక్టర్ బాధావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.శనివారం తెలకపల్లి మండల పరిధిలోని చిన్న ముద్దునూరు, రామిరెడ్డిపల్లి గ్రామాల్లో జరుగుతున్న సర్వే తీరును కలెక్ట్ జిల్లా కలెక్టర్ బాధాప సంతోష్ స్వయంగా పరిశీలించి చిన్న ముద్దనూరు గ్రామంలో వేమిరెడ్డి బుచ్చారెడ్డి ఇంటి వద్ద సిబ్బంది నమోదు చేసిన సర్వే వివరాలను కలెక్టర్ పరిశీలించారు.రామ్ రెడ్డి పల్లి గ్రామంలో గన్నోజి లింగమూర్తి ఇంటికి వద్ద కుటుంబ సభ్యుల వివరాలను కలెక్టర్ స్వయంగా తెలుసుకుని సర్వే ఫామ్ లో నమోదు చేశారు. నేటి నుంచి ప్రారంభమైన ఈ సర్వేలో సిబ్బంది ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి సర్వే మొదలు పెట్టాలని సూపర్వైజర్లు ఎన్యూమరేటర్ల పర్యవేక్షణ చేయాలని కుటుంబ వివరాల జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని, ప్రజలు సర్వే సిబ్బందికి కావలసిన సమాచారాన్ని అందించి సహకరించాలన్నారు. కుటుంబ యజమాని అందించిన సమాచారాన్ని సేకరించి వివరాలను నమోదు చేయాలని ప్రతి ఇంటి సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచాలని రోజు సేకరించిన సర్వే ఫారాలను ఆన్లైన్లో నమోదు చేసే ప్రక్రియను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి రాంలాల్, తహసిల్దార్ జాకిర్ అలీ, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎం పీ ఓ వెంకటయ్య,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# చట్టాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి:ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ టి.లక్ష్మి

**గద్వాల నవంబర్ 09 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

చట్టాల గురించి ప్రతి బాలిక తెలుసుకోవాలని ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి టి.లక్ష్మి అన్నారు.శనివారం గద్వాల పట్టణంలోని రెండవ రైల్వే గేట్ సమీపంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల కళాశాలను న్యాయమూర్తి సందర్శించారు.ఈ కార్యక్రమంలో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రామ్ వారు చక్కగా బాలికలకు చట్టాల గురించి అవగాహన నిర్వహించారు.విద్య,వైద్యము బాలికలకు ఎంత అవసరమో విద్య యొక్క ఆవశ్యకతను బాలికలకు తెలియజెప్పారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, ఇంటర్ విద్యార్థినిలు చక్కగా చదివి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.మానవ జీవితంలో ఎవరైనా తప్పులు చేయవచ్చు కానీ దానిని సరిదిద్దుకొని ముందుకు వెళ్లాలన్నారు.కళాశాల విద్యార్థినులకు ఏదైనా సమస్య ఉంటే కోర్టులో లీగల్ పుస్తకము ఏర్పాటు చేస్తామని అందులో సమస్య నమోదు చేస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకుల




పాఠశాలను మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది రాజేందర్,ఇక్బాల్,ప్రిన్సిపాల్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేలో కుటుంబ వివరాలను నమోదు చేయించిన ఎమ్మెల్యే

**-పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుంది: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 09 (ప్రజా జ్యోతి):**

సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, ఉద్యోగం,రాజకీయాలలో వెనుకబడిన కులాలకు లబ్ధి చేకూరాలని నా ఉద్దేశంతో ఈ నెల 9న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కుటుంబ సమగ్ర సర్వేలో మఖ్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కుటుంబ సమగ్ర సర్వేలు కుటుంబ వివరాలను నమోదు చేయించారు. కుటుంబ సమగ్ర సర్వేలో భాగంగా శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీలోని 7వ వార్డులో నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సర్వేలు మఖ్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి తన కుటుంబ సభ్యుల వివరాలను సంబంధిత అధికారులకు తెలియజేసి సర్వేకు సహకరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, ఉద్యోగం, రాజకీయాలలో వెనుకబడిన కులాలకు లబ్ధి చేకూర్చేందుకే సమగ్ర కుటుంబ సర్వే లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరే విధంగా ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలిపారు. అసమానతలు లేకుండా సంక్షేమ



ఫలాలు అందరికీ అందించి మార్పు తీసుకురావాలనే సదుద్దేశంతో సమగ్ర సర్వేను కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు శ్రీకారం చుట్టారన్నారు. కావున నియోజకవర్గ ప్రజలు సమగ్ర సర్వేలో భాగస్వాములై అధికారులకు పూర్తిస్థాయిలో సహకారం అందించి సమగ్ర సర్వేను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇట్టి సర్వేలో ఏన్యూమారేటర్, సూపర్వైజర్స్, పురపాలక కమిషనర్ భోగీశ్వర్లు, చంద్రకాంత్ గౌడ్, కట్ట సురేష్ కుమార్ గుప్తా, ఏ.రవికుమార్, కావలి ఆంజనేయులు, నాగరాజ్, ఓబులేష్, ఫయాజ్, పెద్దింటి మల్లేష్ ,రాము, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంపూర్ణ సహకారంతో సదర్ ఉత్సవాల నిర్వహణ

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్09:**

నారాయణపేట జిల్లా కేంద్రంలో సదర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని యాదవులందరూ కలిసికట్టుగా ఈ ఉత్సవాలను జరుపుకోవాలని సదర్ సన్నహాక సదస్సులో వక్తలు పిలుపునిచ్చారు.శనివారం జిల్లా కేంద్రంలోని సిటిజన్స్ క్లబ్ ప్రాంగణంలో సదర్ నిర్వహణ కమిటీ మరియు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "సదర్ సన్నాహక సదస్సు""" జరిగింది. ఈ సన్నహక సదస్సు స్థానిక ఎమ్మెల్యే ప్రతినిధిగా, విశిష్ట అతిథిగా డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రతినిధులుగా స్థానిక ఆర్డిఓ రామచందర్, డి.ఎస్.పి నల్లపు లింగయ్య, డి పి ఆర్ ఓ ఎంఏ రషీద్ , డివైఎస్ఓ వెంకటేష్ హాజరు కాగా అతిథులుగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్ , బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సత్య యాదవ్, యాదవ సభ పట్టణ అధ్యక్షులు శశికాంత్ యాదవ్ , వేణుగోపాలస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు కాంట్రాక్టర్ బాలప్ప యాదవ్ పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రతినిధులుగా హాజరైన ఆర్డీవో, డిఎస్పి మాట్లాడుతూ సదర్ ఉత్సవాల నిర్వహణ గురించి ప్రభుత్వం తరపున సహకారం ఉంటుందని తెలిపారు. సదర్ ఉత్సవాల పుట్టుపూర్వోత్తరాల గురించి యాదవ మహాసభ నాయకులు రఘువీర్ యాదవ్, సత్య యాదవ్ తిరుపతి యాదవులు వివరించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో పాటు తమ వంతు సహకారంగా విరాళం ప్రకటించి, మిగతా సభ్యుల చేత విరాళాలు ప్రకటింపజేసి ప్రోత్సహించారు. యాదవులుగా మీరు మాధవులుగా మేము అందరం కలిస్తేనే సదర్ ఉత్సవానికి మరింత కళ వస్తుందని, ఉత్సవాలు జరపడానికి యాదవులందరూ కలిసి వస్తే ప్రభుత్వం పూర్తి సహకరిస్తుందని చెప్పారు. ఈ ఉత్సవాలను ప్రభుత్వపరంగా చేయాలని



నిర్ణయించడం పట్ల ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి అందరి తరపున శివకుమార్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా యాదవ నాయకులు సీఎంతో పాటు డివిజన్ లోని ఎమ్మెల్యేలకు జిల్లా కలెక్టర్ తో సహా ప్రభుత్వ అధికారులందరికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్సవాలను ఈ నెల చివరి వారంలో జిల్లా కేంద్రంలో బ్రహ్మాండంగా చేయడానికి అధికారులు అందరూ సహకరించాలని ఆ సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ్ మహా సభ జిల్లా కన్వీనర్ తిరుపతి యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ వెంకటేష్ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపాల్ యాదవ్, బైరంకొండ నరసింహులు, మరికల్ కృష్ణయ్య యాదవ్, జి చిన్నయ్య మేస్త్రి, బాలప్ప యాదవ్, యువ నాయకులు రాజేష్ యాదవ్, చెన్నప్ప యాదవ్, యాదవ కుల పోరాట సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు వీరంపల్లి శ్రీనివాస్ యాదవ్, యాదవ సభ జిల్లా కో కన్వీనర్ మన్నే బసవరాజ్ యాదవ్, యాదగిరి పటేల్, మద్దూర్ గీతాంజలి స్కూల్ అధినేత వెంకటేష్ యాదవ్, గూని బాలరాజు యాదవ్, బీసీ సేన వెంకటేష్ యాదవ్ సత్యప్ప యాదవ్ వెంకటేష్ మేస్త్రి యాదవ్ ఊషప్ప మేస్త్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**గద్వాల నవంబర్ 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఆదివారం 10.11.2024 నాడు ఉదయం 11.00 నుంచి 14:00 గంటల వరకు 132 కేవి ఎస్ఎస్ గద్వాల్ సబ్ స్టేషన్ నుండి వెళు ్ళ,33కెవి మల్దకల్ ఫీడర్ పై చెట్ల కొమ్మలు తగిలి విద్యుత్ అంతరాయం కలిగించే వాటిని తొలగించడం మరియు ఇన్ లైన్ ఏ బి స్విచ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.కావున 10.11.2024 నాడు మల్దకల్ మండలం లోని 33/11కెవి ఎస్ ఎస్ మల్దకల్ మరియు 33/11కెవి ఎస్ ఎస్ మల్లందొడ్డి పరిధిలోని మల్దకల్,శేషంపల్లి, నీలిపల్లి, ఎల్కూర్, కుర్తిరావుల చెరువు, విఠలాపురం,గార్లపాడు,చిప్పదొడ్డి, పెద్దొడ్డి,ఎద్దులగూడం గ్రామాలకు మరియు అలాగే ఇటిక్యాల మండలం లోని 33/11కేవీ ఎస్ ఎస్ సాతర్ల పరిధిలోని సాతర్ల, వావిలాల గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుంది.కావున విద్యుత్ వినియోగదారులు మరియు రైతులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ వారితో సహకరించగలరని మల్దకల్ ఏఈ తెలియజేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి పై జడ్చర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**-కెసిఆర్ ను అసభ్య పదజాలంతో సీఎం దూషించారంటూ బిఆర్ఎస్వీ ఫిర్యాదు**



**జడ్చర్ల నవంబర్ 09 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి పాదయాత్రలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఉద్దేశించి తీవ్ర అసభ్య పదజాలంతో దూషించారని సీఎం వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం రోజు జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో స్థానిక పోలీస్టేషన్ లో పట్టణ సీఐ ఆదిరెడ్డికు సీఎం రేవంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా ఫిర్యాదు ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి విభాగం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉండి మాజీ ముఖ్యమంత్రి ని కుక్క చావు చస్తావు అని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడడం సరైనది కాదని అన్నారు ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి పునరావృతమైతే టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగమా ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేపడతామని వెంటనే ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు బాలు, మండల అధ్యక్షులు మనోహర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు సోహెల్,అస్లాం శ్రీకాంత్, ప్రసాద్, సాయినాథ్, మహమూద్ మతిన్, ఆఫ్రోజ్,అలీ అస్గర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్



గద్వాల నవంబర్ 09 (ప్రజాజ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వెనుక నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణమండపం ఫంక్షన్ హాల్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస కళ్యాణం పూజలను ప్రసన్న చారి,రమేష్, మధుసూదనాచారి,నరేష్ వేదమంత్రాలతో నిర్వహించారు.ఈ సందర్భంగా అరవిందరావు దంపతులు పూజలో పాల్గొని ఫంక్షన్ హాల్ ప్రారంభానికి వచ్చిన పలువురు ప్రముఖులను కళ్యాణ మండపం వివరాలు తెలిపారు.రెండు రోజులపాటు జరిగిన కార్యక్రమాలు సత్యనారాయణ స్వామి వ్రతంతో ముగిశాయి.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు తోపాటు రాజకీయ నాయకులు,ప్రముఖులు తదితరులు హాజరయ్యారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



కల్వకుర్తి,నవంబర్ 09 (ప్రజాజ్యోతి):
కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన సాయమ్మ అనారోగ్యంతో మృతి చెందింది ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణమే 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసాని ఇచ్చారు వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్, కార్మిక నాయకులు సూర్య ప్రకాష్ రావు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లారెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య,మాజీ సర్పంచులు దేశం వెంకట్ రెడ్డి, వట్టెపు కృష్ణయ్య,మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం అధ్యక్షుడు కంకల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులపురం రాంరెడ్డి, డొక్కా లింగం, నరేష్ గౌడ్, యువ నాయకులు నిజాముద్దీన్, యూత్ వింగ్ మండల అధ్యక్షుడు కిషోర్, గణేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులుఉన్నారు.

## అక్రమ గుట్కా ప్యాకెట్లు పట్టివేత

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 09 (ప్రజా జ్యోతి):
ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను అక్రమంగా విక్రయిస్తున్న గుట్కా ప్యాకెట్లు పట్టుకున్న పోలీసులు. శనివారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలం జక్లేర్ గ్రామంలోని కిరాణా షాపులలో మక్తల్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా అట్టి దాడులలో వాసవి కిరాణం షాప్ నందు పెట్టుకొని అమ్ముతుండగా పోలీసులు పట్టుకొని 28,623 విలువగల గుట్కా పాన్ మసాలా,విమల్,మీరజ్ లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మక్తల్ వై.భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. ఎవరైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన గుట్కా పాన్ మసాలా,విమల్,మీరజ్ మొదలగు వాటిని నిల్వ ఉంచిన షాపులలో విక్రయించిన అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును ఎస్ఐ హెచ్చరించారు.

# సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త :ఎస్సై కురుమయ్య

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 09 (ప్రజా జ్యోతి):
కుటుంబ సర్వే పేరుతో కొంత మంది కొత్త తరహా దోపిడీ చేసే అవకాశం ఉందని,వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని మండల ప్రజలకు ఎస్సై కురుమయ్య అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీన్ని ఆసరాగా చేసుకొని,సైబర్ కేటుగాళ్లు సైబర్ దోపిడీలకు పాల్పడవచ్చని అన్నారు. ఈ సందర్భంగాఎస్సై కురుమయ్య మాట్లాడుతూ సర్వే పేరుతో ఇండ్లలోకి వస్తున్న అపరిచిత వ్యక్తులు బ్యాంకు అకౌంట్, బయోమెట్రిక్, ఫోన్ నెంబర్ ఓటీపీలు తీసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసు శాఖ దృష్టి కి వచ్చినట్లు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు మీ ఇంటికి వచ్చి సర్వే పేరుతో ఆధారాలు సేకరించే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని,ఎస్సై మండల ప్రజలను కోరారు. తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే జరుగుతున్న సంగతి తెలిసిందే. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమాచారాన్ని సేకరిస్తున్నారు. అసలైన సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు.




అపరిచిత వ్యక్తులు వచ్చినట్లు అనుమానం వస్తే 100 ఫోన్ చేయాలని సూచించారు.

# కుటుంబ సర్వేను నిబద్ధతతో పూర్తి చేయాలి





-ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలి
-ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క

నాగర్ కర్నూల్ నవంబర్ 09(ప్రజా జ్యోతి)
కుటుంబ సర్వే ప్రక్రియను నిబద్ధతతో పూర్తి పూర్తి చేయాలని,సమగ్ర సర్వేలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కలెక్టర్లను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి,ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా,ఉన్నత స్థాయి అధికారులతో కలిసి శనివారం ప్రారంభమైన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, సర్వే పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూ మరేటర్లు పకడ్బందీగా సర్వే నమోదు చేయాలని దేశంలోనే ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపొందించడానికి అవసరమైన సమాచారం సేకరణ కొరకు సర్వే చేపట్టిందని సర్వేకు ప్రజలు సహకరించాలని తెలిపారు.ఎలాంటి సందేహాలు ఉన్నా ఎన్యూమరేటర్లు, కలెక్టర్ల దృష్టికి తేవాలని సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తాయని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రజలు ఎలాంటి అపోహాలు పడకుండా సమాచారం ఇవ్వాలని,సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమ రేటర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. మంత్రులు,ఎమ్మెల్యేలు,స్థానిక ప్రజాప్రతినిధులు సర్వేలో పాల్గొనేలా ఆహ్వానించాలని, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ సర్వే కొరకు జారీ చేసిన బుక్లెట్ లో మొత్తం 65 అంశాలు ఉన్నాయని ఎలాంటి అనుమానాలు,సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం నమోదులు చేయాలని, సర్వేను సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని సర్వేలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఎన్యు మరేటర్లకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, అదనంగా ఎన్యూమరేటర్లను ఏర్పాటు చేసుకోవాలని, సూపర్వైజర్లతో జిల్లా అధికారులతో నిరంతరం పర్యవేక్షణ జరపాలని డాటా ఎంట్రీ చేయడానికి అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సర్వేకు అవసరమైన సామాగ్రిని అందుబాటులో ఉంచాలని వారికి తలెత్తే సందేహాలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిస్పక్షపాతంగా ఎలాంటి పొరపాటులకు తావు లేకుండా నిర్వహించాలని ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సర్వేకు ఒకరోజు ముందు గ్రామాలు పట్టణాలలో నివృత్తి సమాచారం నిర్వహించాలని ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ గోపాల్, డి ఈ వో గోవిందరాజులు, డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు, సిపిఓ లక్ష్మయ్య, కలెక్టర్ ఏవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కి ఘన స్వాగతం పలికిన నాయకులు

కొల్చారం (ప్రజాజ్యోతి )
నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రం కొల్చారం లో ఏర్పాటు చేసిన రైతు గర్జనకు సిద్దిపేట శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు విచ్చేయగా కొల్చారం మండలం బి ఆర్ ఎస్ నాయకుల పూల బొకే ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ రాజా గౌడ్, మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎండుగుల కృష్ణ, దుర్గాప్రసాద్ గౌడ్, చౌరి గారి చిన్న రాములు,చెన్నయ్య,భాస్కర్,సంగమేశ్వర్, చంటయ్య, నాగరాజ్, పాండ్ర వెంకటేశం, సత్యనారాయణ, అంజయ్య, లంబడి శ్రీనివాస్, యాదయ్య, బాలయ్య, తదితరులు ఉన్నారు.

# కల్వకుంట్ల కుటుంబాన్ని వదిలిపెట్టను

**-రైతులను హరీష్ రావు రెచ్చగొడుతున్నారు**

**సిద్దిపేట ప్రజాజ్యోతి:**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. రైతులను హరీష్ రావు రెచ్చగొడుతున్నాడు అన్నారు. హరీష్ రావుకు 1200 ఉద్యమ కుటుంబాల ఉసురు తగులుతుందని, రైతులు హరీష్ రావు మాటలు నమ్మవద్దని అన్నారు. కేటీఆర్ హరీష్ రావు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ రైతులను ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతు న్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన సందర్భంగా సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో తను క్రికెట్ ప్రారంభోత్సవం సందర్భంగా క్రికెట్ ఆడుతూ కింద పడటాన్ని బీఆర్ఎస్ పార్టీ ట్రోలింగ్ చేయడంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. క్రికెట్ ఆడుతూ ఎవరైనా పడతారు లేస్తారన్నారు. హై కోర్ట్



న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ నేత గడ్డం శ్రీనివాస్ రెడ్డి సీఎం ట్రోఫీ నిర్వహిస్తే అడ్డుకోవడానికి బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నా రన్నారు. ఆస్తులు అమ్మి అయిన రైతులను ఆదుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, అలకుంట మహేందర్, రియాజ్,సాకి ఆనంద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి, కలీముద్దీన్, తాడూరి శ్రీనివాస్ గౌడ్, శివప్ప , శ్రీనివాస్ రెడ్డి, ముద్దం లక్ష్మి, సంతోషి, తదితరులు పాల్గొన్నారు

# బీఎస్పీ మండల అధ్యక్షులుగా జగన్

**కేశంపేట నవంబర్ 9 ప్రజా జ్యోతి**

బీఎస్పీ కేశంపేట మండల అధ్యక్షులుగా ఇప్పలపల్లి గ్రామానికి చెందిన అబ్బి జగన్ ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు సొంటె శ్రీనివాస్ తెలిపారు.శ్రీనివాస్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్ర అబ్రహం లింకన్,రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ దొడ్డి శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.నూతన అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పైనాయకత్వం ఆదేశాల మేరకు క్రమశిక్షణతో అందరితో సంఘటితమై పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాటేపాక రమేష్,ప్రధాన కార్యదర్శి పానుగంటి ప్రవీణ్ కుమార్, కార్యదర్శి బచ్చుగల్ల నితిన్ కిషోర్,షాద్ నగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మణుగూరు రాంప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తుప్పరి కుమార్,కోశాధికారి గాదేపాక మోసేస్,సోషల్ మీడియా ఇంచార్జ్ మహేందర్,మున్సిపాలిటీ అధ్యక్షులు నీరెడ్డి రాజు, ఫరూక్నగర్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్



నాయకులు గుండెటి నర్సింలు, ఆశీర్వాదం, చంద్రయ్య,పొట్ట నరసింహ గారు, పి.లింగం, వివిధ మండలాల నాయకులు కొండేటి శరత్, జయప్రకాశ్, అంతారం శ్యామ్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# మలేషియాలో మైటా దశాబ్ది వేడుకల్లో పాల్గొన్న రవీందర్ యాదవ్

**- పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి శ్రీధర్ బాబు,మాజీ మంత్రి జగదీశ్ రెడ్డితో పాటు రవీందర్ యాదవ్ హాజరు**

**-కేసీఆర్ మద్దతుతో ఏర్పడిన మైటాకు ఎప్పుడు అండగా ఉంటాం -రవీందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి):**

మలేషియా దేశ రాజధాని కౌలాలంపూర్ లో శనివారం జరిగిన మైటా దశాబ్ది వేడుకల్లో భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు,మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తో పాటు రవీందర్ యాదవ్ హాజరయ్యారు.అత్యంత ఘనంగా నిర్వహించిన మైటా దశాబ్ది వేడుకల్లో పాల్గొనడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. మలేషియాలోని తెలంగాణ వాళ్లంతా ఒకటిగా ఉంటూ ముందుకు సాగడం ఆనందంగా ఉందన్నారు. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ మార్గదర్శకంలో మైటా ఏర్పాటు కావడం గొప్ప పరిణామం అన్నారు. పదేళ్లపాటు మైటాను ముందుకు తీసుకెళ్లిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. దేశాన్ని దాటి మలేషియా వచ్చిన ప్రతి తెలంగాణ బిడ్డకు మైటా సేవలు అందుతుండటం గొప్ప పరిణామం అన్నారు.గత ప్రభుత్వం లాగే మైటాకు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అండగా నిలవాలని ఆకాంక్షించారు.రాష్ట్ర అభివృద్ధిలో మలేషియాలోని తెలంగాణ వాళ్లు కూడా భాగస్వామ్యులు కావాలి అన్నారు.మలేషియాలో నివసిస్తున్న తెలంగాణ వాళ్లు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని



ఆకాంక్షించారు.మైటా దశబ్ది వేడుకలకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్,పలువురు నేతలతో కలిసి పాల్గొనడం ఆనందంగా ఉందని చెప్పారు. మలేషియా లాంటి అభివృద్ధిని హైదరాబాదులోనూ మున్సిపల్ శాఖ మంత్రిగా, ఐటీ శాఖ మంత్రిగా కేటీఆర్ చేసి చూపించారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ హైదరాబాద్ ఇమేజ్ ను పెంచారన్నారు. పెద్ద ఎత్తున ఐటీ కంపెనీలను తీసుకురాగలిగారని గుర్తు చేశారు.హైదరాబాద్ ఐటి రంగంలో బెంగళూరు లాంటి నగరాలను తలదన్ని నిలవగలిగిందని కొనియాడారు. మలేషియాలోని తెలంగాణ వాదులకు బీఆర్ఎస్ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.మైటా మరింత ముందుకు సాగాలని రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



**నాగర్ కర్నూల్ (టౌన్) నవంబర్ 09 (ప్రజా జ్యోతి)**

ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం నాగర్కర్నూల్ మండలంలో చోటుచేసుకుంది.నాగర్ కర్నూల్ మండల పరిధిలోని మంతటి గ్రామ శివారులో కాలువ దగ్గర చెట్టుకు ఉరి వేసుకుని జగదీష్ అనే యువకుడు మృతి చెందాడు.ఊరుకొండ పేటకు చెందిన యువకుడిగా స్థానికులు తెలిపారు.ఈ ఘటన సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## దాడి కి పాల్పడిన సంఘటనలో నలుగురికి రిమాండ్

**సంగారెడ్డి నవంబర్ 9 (ప్రజా జ్యోతి)**

రాయికోడ్ మండలంలో పాత కక్ష్యల కారణంతో దాడి చేసిన కేసులో నలుగురిని రిమాండ్ కు పంపించినట్లు జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు శనివారం తెలిపారు. పోలీస్ కథనం ప్రకారం.. నాగారం సంగమేష్, కొడుకు భాను ప్రసాద్, కూతురు వైష్ణవి, తండ్రి పెంటయ్య కలిసి 30-10-2024 నాడు తన ఆటోలో హైదరాబాద్ నుండి స్వంత గ్రామమైన ఇందూరు గ్రామం కు వెళుతుండగా మార్గ మధ్యలో పిప్పడ్ పల్లి గ్రామ శివారులో అందాజా మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో సంగమేష్ మొదటి భార్య అయిన నాగారం మహాలక్ష్మి, అన్న ఎలువంటి మాణిక్యం, తమ్ముడు లక్ష్మీనారాయణ, తల్లి సత్యమ్మ మరియు మేనమామలు మొటికే విఠల్, మొటికే మల్లయ్య లు గత కొన్ని సంవత్సరాల నుండి పాత కక్ష్యలు మనసులో పెట్టుకుని వారు ఆటోను అడ్డగించి ముక్కుమ్మడిగా వారిపై ఇనుప రాడు, రాళ్లతో, చేతులతో కొట్టి తీవ్ర దాడి చేయడంతో భర్త సంగమేష్, మామ పెంటయ్యకు త్రీవ గాయాలు అయినాయి. సంగమేష్ కు తీవ్ర గాయాలు కాగా పెంటయ్య కోమాలోకి వెళ్లడంతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ 04-11-2024 నాడు రాత్రి పెంటయ్య చనిపోయాడు. ఈ విషయంలో రాయికోడ్ పోలీస్ స్టేషన్ లో దాడి చేసిన ఆరుగురు మీద హత్య, హత్య ప్రయత్నం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. దాడి పాల్పడిన సమయంలో వాడిన రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. మహాలక్ష్మి, ఎలవంటి మాణిక్యం, లక్ష్మీనారాయణ, సత్యమ్మ నలుగురిని శనివారం రిమాండ్ కు పంపించడం జరిగిందన్నారు. మేనమామలు మొటికే విఠల్, మొటికే మల్లయ్య పరారీలో ఉన్నారని తెలిపారు.

## ఘనంగా చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ జన్మదిన వేడుకలు

**షాబాద్ ప్రజా జ్యోతి (09నవంబర్ 2024)**

చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ జన్మదినం సందర్భంగా గజ మాలతో సన్మానించి బొకే అందించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు షాబాద్ కోపరేటివ్ బ్యాంక్ వైస్ ఛైర్మెన్ మద్దూర్ మల్లేష్, మాజీ వైస్ ఎంపీపీ రమేష్ పంతులు,మాజీ సర్పంచులు బుచ్చయ్య, సత్యనారాయణ, యాదగిరి, సీనియర్ నాయకులు బాలరాజ్, బిక్షపతి, జంగారెడ్డి, మహిపాల్ రెడ్డి అనంతరెడ్డి, రాములు, వినీల్, ప్రశాంత్, నరేందర్, మహేందర్, జెర్నలిస్ట్ మహేష్ తదితరులు..

# మృతుని కుటుంబానికి మాజీ జెడ్పిటిసి ఆర్థిక సాయం



**కేశంపేట నవంబర్ 9 ప్రజాజ్యోతి**

కేశంపేటమండల పరిధిలోని కాకునూరు గ్రామానికి చెందిన వడ్ల కృష్ణయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందిన విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ కుమార్ రెడ్డి రూ. 5వేలు మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు అదేవిధంగా,గ్రామ కాంగ్రెస్ నాయకులు 6వేల రూపాయలు మొత్తం రూ,11000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోడూరు శ్రీశైలం,మాజీ ఉప సర్పంచ్ తైద పర్వతాలు,నాయకులు సింగిడి మల్లారెడ్డి, జెట్టూరి నాగిరెడ్డి,ఎదిరె మల్లేష్,గోపని భీమయ్య, కోడూరు రాములు,డోల రాజు,కోడిగంటి జంగయ్య,తాళ్ళ నర్సింలు గౌడ్,ఎదిరె శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..

# వైజ్ఞానిక సదస్సు నాగరాజు డిస్ట్రిక్ట్ సెక్రటరీ లైన్స్ క్లబ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

కొత్తపేట మోహన్ నగర్ లో బచ్పన్ అకాడమిక్ లో వైజ్ఞానిక సదస్సు నిర్వహణ విజ్ఞానం వినోదం ఈ రెండింటి కలయికతో పిల్లల ఆలోచనల శక్తి తెలివితేటలతో మా ఈ వైజ్ఞానిక ప్రదర్శన బచ్పన్ అకాడమిక్ హైట్స్ పాఠశాలలో కొత్తపేటలో ఈరోజు వైజ్ఞానిక ప్రదర్శన ఆహ్వానితులని ఎంతగానో అలరించింది పిల్లలు చేసిన పని విధానం విచ్చేసిన అందరికీ చాలా చక్కగా వివరించారు ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు ఎం నాగరాజు డిస్ట్రిక్ట్ సెక్రటరీ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ విజయ్ వెంకట రంగ డిస్టిక్ చైర్మన్ హెల్త్ క్యాంప్ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ శ్రీమతి జితేంద్ర దేవి పాల్గొని మాట్లాడుతూ పిల్లలు చక్కటి అవకాశాలు కల్పించుకుని చదువుల్లోనూ ఇంకా ఇలాంటి విజ్ఞానవంతమైన కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించాలని కొనియాడారు

# రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం - ఇంజాపూర్ ఏఈ రాములు



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 09 (ప్రజాజ్యోతి):**

తుర్కయాంజల్ సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం చేపటడుతున్నందున స్వల్ప వ్యవధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇంజాపూర్ ఏఈ రాములు శనివారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కయంజాల్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11కెవి కమ్మగూడ ఫీడర్ లోని కమ్మగూడ,ఈస్ట్ సూరజ్ నగర్, సుభాష్ నగర్, శాంతి నగర్,రాజ రంజిత్ హెూమ్స్, నవ భారత్ కాలనీ, అపాట్ కాలనీ, ఆర్టీసీ కాలనీ,వశిష్ట ,టీచర్స్ కాలనీ, సెంట్ పాల్స్ స్కూల్ లల్లో సోమవారం ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. చెట్ల కొమ్మలలు తొలగించడం తో పాటు చిన్న చిన్న నిర్వహణ మరమత్తు పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని సూచించారు. ఈ విద్యుత్ అంతరాయమునకు వ్యాపారస్తులు, వ్యవసాయదారులు, ప్రజలు,విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# తన సొంత ఖర్చులతో తన ఊరిలో అభివృద్ధి కార్యక్రమంలో కుమ్మరి లింగయ్య సేవ చేస్తుండు ప్రజలకు. పెద్దిరెడ్డి విలేజ్ కి.



**సంగారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి.నవంబర్ 9**

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని పెద్దరెడ్డిపేట గ్రామంలో ప్రజలకు ఎక్కడ ఇబ్బంది ఉన్న నేనున్నా అంటూ ప్రతి వాడలో ఊరిలో ఎక్కడైనా తన సొంత ఖర్చులతో అభివృద్ధి బాటలో సాగుతున్న కుమ్మరి లింగయ్య గారికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తన ఉద్యోగం కు రాజీనామా చేసి గ్రామంలో నేను ఉన్న అంటూ ప్రతి ఒక్క సమస్యను కు ముందుకు వచ్చి తన సొంత ఖర్చుతో గ్రామంలో ఎలాంటి లోటు లేకుండా చేయడం చాలా సంతోషం అని గ్రామ ప్రజలు అన్నారు. గత ముందు పటేళ్ల పరిపాలనలో జరగని ఊరు విషయంలో తన ముందుకై చేయడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ఇప్పటివరకు బోర్లు వేయించడం కాకుండా కొన్ని వీధులలో రోడ్లు వేయించడం మరియు మోరీల గురించి సర్వే చేయించడం మరియు దోమల వల్ల రోగాలు రాకుండా స్ప్రే చేయించడం ఇలాంటి విషయాల్లో ముందుకు ఉండి తన ఊరు సంతోషమే నా సంతోషంగా భావిస్తూ మా గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతున్నాను ఇవన్నీ కార్యక్రమాలకు ముందు నిలిచి మాకు అండదండగా ఉండి చేసినందుకు మా ఊరి తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో చిల్లపల్లి చంద్రప్ప, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెద్ద గొల్ల సుభాష్, కొత్తగాడి భూమయ్య, చోటే సబ్, కోటి అన్నప్ప, ఎర్ర నగేష్, మంగలి బక్కయ్య, పాండు, మల్లికార్జున్ పల్లి రాములమ్మ, తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పంచముఖ హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన ఎంపి





**చేవెళ్ల నవంబర్ 09(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మున్సిపల్ పరిధి సింగ పురంలో నూతనంగా నిర్మించిన పంచముఖ హనుమాన్ దేవాలయాన్ని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హిందూ ధర్మ రక్షణ కోసం దేవాలయాలను పునరుద్ధరణ చేయాలని అన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను ముందుతరం వారికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేవాలయాల అభివృద్ధి కొరకు ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. అనంతరం ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విట్టలయ్య, జిల్లా అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ఇన్చార్జి వాసుదేవ్ కన్నా, మండల బిజెపి అధ్యక్షులు రాములు గౌడ్, జిల్లా నాయకులు వెంకటరెడ్డి, మండల



ఉపాధ్యక్షులు వెంకటేష్, మున్సిపల్ అధ్యక్షులు సురేష్, మాజీ సర్పంచ్ బయన్న, దయాకర్ రెడ్డి సింగపురం యూత్ అసోసియేషన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జననేత భీమ్ భరత్ జన్మదిన వేడుకలు






**– ఉదయం నుంచి అభిమాన నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు కార్యకర్తలు**

**– ఆసుపత్రిలో పాఠశాలలో పండ్లు గుడ్లు పంపిణీ చేసిన కేవిఎన్ఆర్**

**చేవెళ్ల నవంబర్ 09(ప్రజా జ్యోతి):** జననేత పేదల పెన్నిధి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ జన్మదిన వేడుకలను ఆయన నివాసంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. అభిమాన నాయకునికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం కోసం నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి గ్రామాల నుంచి నాయకులు కార్యకర్తలు ఆయన నివాసానికి చేరుకొని భీమ్ భరత్ ను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు కార్యకర్తలతో భీమ్ భరత్ నివాసం వద్ద కోలాహలంగా మారింది. తమ అభిమాన నాయకుడు పేదల పెన్నిధి ఎవరికి కష్టం వచ్చినా నేను ఉన్నానని ధైర్యం చెప్పె నేత భీమ్ భరత్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో పార్టీలో ఉన్నతమైన పదవులు పొందాలని నాయకులు కార్యకర్తలు ఆకాంక్షించారు. చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొట్టం నరసింహారెడ్డి (కేవిఎన్ఆర్) టీం భీమ్ భరత్ పుట్టినరోజును పురస్కరించుకొని సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుంచి చేవెళ్ల మొయినాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో కేతి రెడ్డి పల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో దాదాపు 300 మంది పైగా వారికి పండ్లు గుడ్లు పంపిణీ చేసి స్ఫూర్తిని చాటి ఆదర్శంగా నిలిచారు. తమ అభిమాన నాయకుని పుట్టినరోజు సందర్భంగా పండ్లు గుడ్లు పంచడం చాలా ఆనందంగా ఉందని కేవిఎన్ఆర్ తెలిపారు. పుట్టినరోజు వేళ భీమ్ భరత్ తన అభిమానుల కోసం ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ.. తన పట్ల ప్రేమ ఆప్యాయతను అభిమానం చాటుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి శనివారం ఆంజనేయ సన్నిధిలో హనుమాన్ చాలీసా పఠనం

**– సనాతన ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో**



**కొడంగల్ నవంబర్ 9 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మండలము చిట్లపల్లి గ్రామపంచాయతీలో హిందూ సనాతన ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి హనుమాన్ చాలీసా పఠనం శాలివాహన కరాటే శ్రీనివాస్ తెలిపారు. సనాతన ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ సమాజంలోని కులాలకు అతీతంగా చిన్నారులు, పెద్దవారు, ఆడ, మగ అనే తారతమ్యం లేకుండా హిందువులలో చైతన్యం తేవడమే తమ లక్ష్యమని మొదటగా ప్రతి శనివారం క్రమం తప్పకుండా హనుమాన్ చాలీసా పఠనం రానున్న రోజులలో మన యొక్క ఇతిహాసాలు రామాయణం , మహా భారతం, మహాభాగవతం , భగవద్గీత తదితర వాటి గురించి ప్రజలకు తెలియపరచి ముఖ్యంగా చిన్నారులకు ఇతిహాసాలు తదితర వాటిని తెలియజెప్పి వారిని సన్మార్గంలో పయనించేటట్లు క్రమశిక్షణతో మెలిగేటట్లు పెద్దల ఎడల గౌరవ మర్యాదలతో మెలిగేటట్లు చిన్నారులకు తెలియజేసి వారిని చైతన్య పరచడమే తమ లక్ష్యమని చిట్లపల్లి గ్రామ సనాతన ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు తెలిపారు. కుమ్మరి శ్రీనివాస్, కే అంజి , కే శీను, పాండురంగారెడ్డి, కె ముత్యప్ప , ఏ రాజు, టి రమేష్ , కే నగేష్ , ఈ నరేష్, కే వెంకటయ్య మరియు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి ఇకనైనా మీ బాషా మార్చుకోండి

**– మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**



**వికారాబాద్ ప్రతినిధి నవంబర్ 09(ప్రజా జ్యోతి):** సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ని బుల్డోజర్లతో తొక్కిస్తా.. కుక్క చావు చస్తావ్ అంటూ పిచ్చిగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. సిఎం రేవంత్ భాష గీత దాటిపోతుందని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి వాటికి చోటు లేదు, మార్పు వస్తుందని ఆశించిన వారికి నిరాశ మిగిలిందన్నారు. పైగా ఇప్పుడు ఆయన బాషా చూసి సాధారణ ప్రజలు కూడా విరక్తి చెందుతున్న పరిస్థితి కనిపిస్తుందని తెలిపారు. రాజకీయాల్లో హుందా తనాన్ని ప్రజలు కోరుకుంటారు, ఇలాంటి తిట్లందుకుంటే..తాత్కాలికంగా కొంత మంది సంతోషపడవచ్చు కానీ.. దీర్ఘ కాలంలో రాష్ట్ర ప్రయోజనాలు, ప్రతిష్ట దెబ్బ తిని ఎనలేని నష్టం వాటిల్లుతుందన్నారు. మీ పార్టీ నాయకులు కూడా మీ బాటను అనుసరిస్తే రాష్ట్ర రాజకీయాల్లో తిట్ల పురాణాలు మాత్రమే వినిపిస్తాయి, దయచేసి ప్రజల కోసం రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇప్పటికైనా మీ బాషా మార్చుకుంటే మంచిది లేకుంటే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరిస్తున్నామన్నారు.

## పుల్కల్ ఎస్సై రోడ్డుమీద ఎవరైనా సరే వడ్లు గ్రౌండ్లలో ప్రతి గ్రామానికి ఎస్సై చెప్పిందు



**సంగారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి. నవంబర్ 9**

పుల్కల్ మండల్.ఉమ్మడి పుల్కల్ మరియు చౌటకూరు గ్రామ ప్రజలకు పుల్కల్ పోలీసువారి హెచ్చరిక ఏమనగా ప్రజలు ఎవరు కూడా మీరు పండించిన వరి ధాన్యాన్ని రోడ్లపైన జాతీయ రహదారుల పైన ఆరబెట్టరాదు, ఇలా ఆరబెట్టడం వల్ల చాలా రోడ్డు ప్రమాదాలు సంభవించే ఆస్కారం ఉన్నది మరియు రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు పోయే ఆస్కారం ఉన్నది, ఒకవేళ ఎవరైనా దీన్ని అతిక్రమించి జాతీయ రహదారుల పైన ఒడ్లు ఆరబెడితే వారి పైన కఠిన చర్యలు హెచ్చరించారు.ద

## ఘనంగా పామెన భీమ్ భరత్ జన్మదిన వేడుకలు

**–శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు**




**షాబాద్ ప్రజా జ్యోతి (09 నవంబర్ 2024)**

పామెన భీమ్ భరత్ ని మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పామెన భార్గవ్ రామ్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ పామెన నర్సింలు, యాదయ్య, శ్రీరామ్ రెడ్డి, గోపాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్, వేణుగోపాల్, రవీందర్, జాకిర్,షరీఫ్ తదితరులు...

## బైకును ఢీకొన్న కారు..15 ఏళ్ల బాలుడు మృతి

**–తమ్మలోనిగుడా గేటు సమీపంలో రోడ్డు ప్రమాద ఘటన**

**యాచారం, నవంబర్ 09 (ప్రజాజ్యోతి):** ప్రమాదవశాత్తు జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో నిత్యం ఎక్కడో ఓ చోట జరిగే రోడ్డు ప్రమాదాలతో రోడ్డు ప్రమాదాలు నిండు ప్రాణాలను బలిగొంటున్నాయి. లిఫ్ట్ అడిగి వస్తున్న 15 ఏళ్ల బాలుడు మార్గం మధ్యలోకి రాగానే రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడ్డాడు. శనివారం సిఐ నరసింహారావు తెలిపిన వివరాల మేరకు కొత్తపల్లి గ్రామానికి చెందిన కొండ్రెడ్డి యాదయ్య కుమారుడు (15) మాల్ నుంచి కొత్తపల్లికి వస్తున్నాడు. అయితే చింతపట్ల గ్రామానికి చెందిన రవి (35) బైక్ పై వస్తుండగా రామ్ చరణ్ లిఫ్ట్ అడిగి తమ్ములోనిగుడా సమీపంలోనున్న విద్యుత్ జంక్షన్ వరకు చేరుకోగానే అతివేగంతో ఎదురుగా వచ్చిన ఓ కారు బైకును ఢీ కొట్టడంతో రామ్ చరణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. రవికి తీవ్రమైన గాయాలు అవ్వడంతో సమాచారం తెలుసుకున్న స్థానికులు కొందరు108 అంబులెన్స్ ద్వారా రవిని చికిత్స నిమిత్తమై సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేను పక్కాగా చేపట్టాలి

**- పలు గ్రామాల్లో సర్వేను పరిశీలించిన అధికారులు**

**యాచారం, నవంబర్ 09 (ప్రజాజ్యోతి):**

ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో నమోదు చేసిన వివరాలను ఒకటికి రెండుసార్లు పరిశీలించుకోవాలని అధికారులు డిఆర్డిఓ పిడి శ్రీలత, మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలో శనివారం అన్ని గ్రామాల్లో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా అధికారులు నందివనపర్తి, చింతపట్లలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ప్రణాళిక బద్ధంగా రూపొందించుకున్న కుటుంబ జాబితాల ద్వారా నిర్దేశిత సర్వేను పక్కాగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం సర్వేలో కుటుంబ యజమానులు అందించిన ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు.



సర్వేలో ఆయా గ్రామాల అధికారులు, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లింగ నాయక్**

**కొడంగల్ నవంబర్ 9 ప్రజా జ్యోతి న్యూస్ :**

రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగా నాయక్ అన్నారు. శనివారం కోడంగల్ మున్సిపల్ పరిధిలోని 241,242, 243, 244, 237, 238,239 మరియు 240 నంబర్లు గల పోలింగ్ స్టేషన్ లను సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగగ్య నాయక్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పక ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు . ఓటరు లిస్ట్ లో మార్పులు చేర్పులు తదితర అంశాల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో బి ఎల్ ఓ అధికారులు సిద్ధంగా ఉంటారని ఆయన తెలిపారు. ఓటర్ గా నమోదుకు శని, ఆదివారాలలో బూత్ స్థాయిలో ప్రత్యేక క్యాంప్ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. జనవరి 1, 2025 నాటికి 18 సం.లు నిండిన ప్రతి అర్హులైన వారు ఓటర్ గా నమోదు చేసుకోవడానికి మరో అవకాశం ప్రభుత్వం కల్పిస్తోందని ,ఓటర్ జాబితా లో తమ పేరు ఉందో లేదో ఓటర్ చెక్ చేసుకొని,ఓటర్ గా పే రు లేకుంటే ఫారం 6 ద్వారా పోలింగ్ బూత్ లో ఉన్న బి.ఎల్.ఓ దగ్గర నమోదు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ బూత్ లలో బూత్ స్థాయి అధికారులు ఉదయం 10 గంటల నుండి



అందుబాటులో ఉంటారని అదనపు కలెక్టర్ తెలిపారు .అన్ని పోలింగ్ బూత్ లలో ఫారం 6,7,8,8ఎ దరఖాస్తు ఫారంలు బి.ఎల్.ఓ.ల దగ్గర అందు బాటు లోవుంటాయని అన్నారు. 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ వారు రెండు కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లు,నివాస,వయస్సు ధృవీకరణ పత్రం తీసుకొని రావాలని అన్నారు. ఆన్ లైన్ లో www.nvsp.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఓటర్ నమోదు సమాచారం కొరకు 1950 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలుసు కోవచ్చని ఆయన తెలిపారు. ఈ పోలింగ్ స్టేషన్ పరిది లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, లిస్ట్ లో ఏవైనా మార్పులు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మండల తహసిల్దార్ బి విజయకుమార్ మరియు బిఎల్ఓ లు , తాసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి వివరాలు తప్పుగా రాస్తే... తిరిగి సరి చేయడానికి వీలు కాదు

**- ప్రజలు సర్వేకు సహకరించాలి,**
**- ఎన్యుమరేటర్లు సమాచారం తప్పుగా రాసుకోకూడదు,**
**- ఎన్యుమరేటర్లు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి,**
**- మండల అభివృద్ధి అధికారి బి.నర్సింలు, మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్,**

**ధారూర్ నవంబర్ 09(ప్రజా జ్యోతి)**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేకు మండల ప్రజలు అందరూ సహకరించాలని ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల అమలులో సర్వే ఎంతో గానో ఉపయోగపడుతుందని ఎన్యు మరేటర్లు ఒక్కసారి తప్పుగా రాసుకుంటే తిరిగి సరి చేయడానికి వీలు లేదని ఒక్కొక్క కుటుంబం దగ్గర తగ్గిన సమయం తీసుకుని పూర్తి వివరాలు రాసుకోవాలని మండల అభివృద్ధి అధికారి బి నర్సింలు,మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లాఖాన్ అన్నారు. శనివారం నాడు మండల పరిధిలోని స్టేషన్ ధారూర్ గ్రామంలో సర్వే లో పాల్గొని ఎన్యుమరేటర్లు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.....సర్వే ద్వారా మండల ప్రజల ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ లబ్ధి సమ న్యాయం చేకూరుతుందని అన్నారు. ఒక్క సారి వివరాలు తప్పుగా రాస్తే తిరిగి సరి చేయడానికి వీలు లేదని పూర్తి వివరాలు తెలుసుకొని ఎన్యుమరేటర్లు రాసుకోవాలి అన్నారు. ప్రజలు అందరు సర్వేకు సహకరించాలని ఎన్యుమరేటర్లు అడిగే ప్రశ్నలకు సమాధానాలు అందించాలని వివరాలు తప్పుగా రాయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్య క్రమంలో ఎన్యుమరేటర్లు పంచాయతీ కార్యదర్శులు రాజేష్, అంజా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పామెన్ భీమ్ భరత్ జన్మదిన వేడుకలు




**షాబాద్ ప్రజా జ్యోతి (9నవంబర్2024)**

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జులు యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవెళ్ల కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ టీపీసీసీ సోషల్ మీడియా ఇంచార్జ్ దినేష్ కుమార్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాజేందర్, గౌడ్, బిక్షపతి, సమీర్, రాంచెంద్రయ్య, అనంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

## చింతపట్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**యాచారం, నవంబర్ 09 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని చింతపట్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఆర్డిఏ పిడి శ్రీలత, డీపీఎం నరసింహ, ఎంపీడీవో నరేందర్ రెడ్డి కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయించుకోవాలని సూచించారు. రైతులంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏవో రవి నాథ్ రెడ్డి, ఏపీఎం సుదర్శన్ రెడ్డి, ఏపీవో వసంత, సీసీ నరసింహ, పంచాయతీ కార్యదర్శి రవికుమార్ రెడ్డి, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం

**-కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి!**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు డివిజన్ లోని కమలానగర్ లో నూతనంగా ఏర్పడిన మహిళా సంక్షేమ సంఘం సభ్యులు ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం అదేవిధంగా నూతనంగా ఏర్పడిన కమలానగర్ మహిళా సంక్షేమ సంఘం సభ్యులకు ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని వారు తెలపడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పుల్లమ్మ , మరియు సంక్షేమ సంఘం సభ్యులు రమణి రెడ్డి ఇందిరా విజయనిర్మల మహాలక్ష్మి కాలనీ ఇతర సంక్షేమ సంఘాల సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# రైతులు మేలైన రకాల పంటలను ఎంచుకోవాలని అధిక దిగుబడులు పొందాలని విన్ సీడ్స్ సేల్స్ ఆఫీసర్ సత్యం అన్నారు

శనివారం వికారాబాద్ డిస్టిక్ మోమిన్ పేట్ మండల్ కేంద్రంలో గల సయ్యదల్లిపూర్ గ్రామంలో శంకర్ గారి విట్టల్ రెడ్డి తండ్రి రాంరెడ్డి అనే రైతు పొలంలో విన్ సీడ్స్ వారి టీనా రకం టమోటా విత్తనాలు ద్వారా పంటను పండించాడు టీన రకం టమోటా పంట అధిక దిగుబడి వచ్చినందున ప్రదర్శన కేంద్రం నిర్వహించారు ఈ రకం పంట ఎక్కువ దిగుబడి వస్తుందని టీనా రకం ఎలాంటి వాతావరణంలో ఆయన పరిస్థితులకు అనుగుణంగా తట్టుకొని రోగాలను సైతం తట్టుకోగలరని కాయ సైజు పెద్దదిగా ఉంటుంది తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ దిగుబడి వస్తుంది అని అదేవిధంగా పండు తెంపుడు సులభంగా ఉంటుందని ఆయన రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వెంకట్



రెడ్డి మాణిక్యం రెడ్డి మధుకర్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వే దేశానికే తల మానీకం

- పుకార్లు నమ్మకండి సర్వే కు వచ్చిన అధికారులకి సహకరించండి
- కొడంగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా
-సర్వే ఆధారంగా కొత్తవారికి సంక్షేమ పథకాలు
-ఎంపీడీవో ఉషశ్రీ, తాసిల్దార్ బి విజయకుమార్

**కొడంగల్ నవంబర్ 9 ప్రజా జ్యోతి న్యూస్ :**

ప్రభుత్వం నిర్ణయిస్తున్న సమగ్ర ఇంటింటికి కుటుంబ సర్వే దేశ చరిత్రలో తీరస్తాయిగా నిలిచిపోయిందని ఎంపీడీవో ఉషశ్రీ తాసిల్దార్ బి విజయ్ కుమార్లు అన్నారు శనివారం కోడంగల్ మండల్ పరిధిలోని హుస్సేన్ పూర్ గ్రామంలోకుటుంబ సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల అంశాల ప్రతిపాదికగా 75 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను సేకరించడం జరుగుతుందని వివరించారు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించేందుకు ఈ సర్వే దోహదపడుతుందని స్పష్టం చేశారు సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు, కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా మాట్లాడుతూ ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని తమ వివరాలు తెలిపితే రేషన్ కార్డులు , ఆరోగ్యశ్రీ కార్డులు , పింఛన్లు పోతాయని కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు, అలాంటిదేమీ జరగదని ప్రజలకు భరోసా కల్పించే ప్రయత్నం చేస్తూ సమాజంలో ఏ వర్గం వారు ఏ స్థాయిలో ఉన్న రన్న విషయం తెలుసుకునేందుకేనని ఈ వివరాల ఆధారంగా రాబోవు రోజులలో ప్రభుత్వం పథకాలను ప్రవేశ పెట్టేందుకు వీలు కలుగుతుందన్నారు.



దేశములోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడంతో పాటు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవబోతుందన్నారు ఇంటింటి సర్వేకు అందరు సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి కుటుంబ సర్వే అనేది దేశంలోనే ఇది ప్రథమమని ఈ సర్వేలో వివరాలు రాష్ట్ర ప్రభుత్వానికి సరియైన నిర్ణయాలు తీసుకోవడానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు . ఎవరైనా వాళ్లకు కూడా స్థానికంగా ఉన్న నాయకులకు సహకారం అందించి సర్వేలో పాల్గొనే విధంగా చూడాలని సర్వే రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి విద్య వైద్య సామాజిక ఆర్థిక రాజకీయ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రజా సంఘాలు కుల సంఘాలు మేధావులు విద్యావంతులు పార్టీలకతీతంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రతి ఒక్కరు సర్వేకు సహకరించాలని అన్నారు. పెద్ద నందిగామ సంజీవరెడ్డి , హుస్సేన్పూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు క్రాంతి కుమార్ హుస్సేన్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా



**మోమిన్ పెట్ నవంబర్ 9.ప్రజా జ్యోతి**

మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్రెడ్డి ని వికారాబాద్ సీనియర్ నాయకుడు నర్వంతం రెడ్డి మోమిన్ పెట్ మండల్ అధ్యక్షుడు శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్పల్లి మండల్ మండల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి నీ



శాల్లోతో సన్మానించారు సీఎం రేవంత్ రెడ్డిపుట్టినరోజు సందర్భంగా నూతనంగా మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన వై మహేందర్ రెడ్డికి సైదుల్లాపూర్ గ్రామస్తులు మర్యాదపూర్వకంగా షాలో కప్పి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. వికారాబాద్ సీనియర్ నాయకుడు నవత రెడ్డి ఆధ్వర్యంలో పి వెంకట్ రెడ్డి యు ప్రభాకర్ పి బుచ్చిరెడ్డి కే రాఘవరెడ్డి సుభాష్ గౌడ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యాయ సేవా ప్రశంస పత్రం అందుకున్న నామాల అశోక్




**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 09(ప్రజా జ్యోతి):**

వరంగల్ లో జరిగిన న్యాయ సేవా దినమును పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ సుజయ్ పాల్ నుండి శనివారం వికారాబాద్ సెకండ్ క్లాస్ జుడీసీయల్ మెజిస్ట్రేట్ నామాల అశోక్ ప్రశంసా పత్రం అందుకున్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన డోకుర్ ప్రభాకర్ రెడ్డి



**(ప్రజాజ్యోతి నవంబర్09/తలకొండపల్లి)**

తలకొండపల్లి: తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బైరాపాక లక్ష్మమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిడోకూరి ప్రభాకర్ రెడ్డి , మృతురాలు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెపుతు స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలిసి రూ.3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు స్థానిక కాంగ్రెస్ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ గౌడ్ 1000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం కమిటీ వైస్ చైర్మన్ అంజన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు,సత్యం రెడ్డి,ఏ శ్రీకాంత్ గౌడ్,డి ఆంజనేయులు,సోప్పరి శ్రీను, సోప్పరి మహేష్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.